ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 02, జులై 2026 16 పేజీలు



# విజయ డెయిరీకి.. మంగళం?

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : దాదాపు రెండు వందల కోట్లకు పైగా విలువ చేసే పది ఎకరాల ప్రభుత్వ స్థలంపై కన్నేసిన ఘనుడు ఎవరు ? ఖమ్మం నగరం నడిబొడ్డున విజయ డైరీ స్థలాన్ని కాజేసేందుకు కుట్ర జరుగుతుందా ? ప్రభుత్వం లో కీలకంగా వ్యవహరించే వ్యక్తులే ఈ కుట్రకు తెర లేపారా? హైదరాబాదులోని లాలాపేటలో గల 35 ఎకరాల విజయ డైరీ స్థలాన్ని ఒక కార్పొరేట్ సంస్థకు లీజు ఇచ్చిన మాదిరిగానే ఖమ్మం లో 10 ఎకరాల స్థలాన్ని లీజుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయా ? అంటే నిజమే అనే అనుమానం ప్రతి ఒక్కరిలో కలుగుతుంది.

2వ పేజీలో...

## వందల కోట్ల విలువ చేసే స్థలంపై రాబందుల కుట్ర

ఖమ్మం డైరీ వరంగల్ కు తరలింపు

నష్టాల పేరుతో విజయ డైరీ ని మూసివేసే కుట్ర

దానికి సంబంధించిన పది ఎకరాల స్థలం పై బిఅనుమానాలు

రోడ్డున పడుతున్న కాంట్రాక్టు ఉద్యోగులు

జీవనాధారం కోల్పోనున్న రైతులు

ఆధునీకరణకు తుమ్మల చేసే ప్రయత్నాలు శూన్యమేనా

ఆందోళన వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

వేల మంది పాల రైతులు ఆధారపడిన ఖమ్మం విజయ డైరీ నగర నడిబొడ్డున పది ఎకరాల సువిశాల స్థలంలో ఉన్నది. పక్కా భవనం యంత్రాలు కలిగిన ఈ డైరీని మూసివేసి వరంగల్ కు తరలించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జులై ఒకటో తేదీ నుండి వరంగల్ లో పాలను ప్యాకింగ్ చేసి ఖమ్మంలో విక్రయించేలా డైరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. రేపటినుండి ఈ ప్రక్రియ కొనసాగుతుంది. లాభాలు గడిస్తున్న డైరీ ని నష్టాలు బాటలో చూపించి మూసివేయాలని కుట్టలు జరుగుతున్నాయని జిల్లాకు చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు రైతులు ఆరోపిస్తున్నారు. కుక్కని చంపాలంటే ముందుగా పిచ్చికుక్కని చేయాలని నానుడిని అమలు చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్‌కోపరేటివ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయా మిల్క్ డెయిరీ, ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కీలక కేంద్రంగా నిలిచింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రైతుల పాల ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ కల్పించడంలో విజయా డెయిరీ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది.





2వ పేజీలో...

## ఎర్రసైన్యంతో ఎరుపెక్కిన పాతర్లపాడు

దేశంలో మతోన్మాదం బిజెపి పెంచి పోషిస్తుంది

భట్టి విక్రమార్కపై బృందా కారత్ తీవ్ర విమర్శలు

రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్

గ్రామ శివారు నుంచి ప్రధాన సెంటర్ వరకు భారీ ర్యాలీ





చింతకాని, ప్రభాతవార్త జూలై 1

దేశంలో బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని జైశ్రీరామ్ అనే మతంతో ప్రజలను హింసిస్తుందని సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బృందాకారత్ తెలిపారు సిపిఎం సీనియర్ నేత రాష్ట్ర నాయకులు

## సారపాక వద్ద రూ. 2.90 కోట్ల గంజాయి పట్టివేత

కంటైనర్ లారీలో రహస్య గది ఒడిశా నుంచి యూపీకి స్మగ్లింగ్ ముగ్గురు అరెస్ట్, పల్సర్ బైక్, లారీ సీజ్

సారపాక, ప్రభాతవార్త

ఒడిశా నుంచి ఉత్తరప్రదేశ్‌కు భారీ ఎత్తున గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పట్టుకు న్నారు. మంగళవారం సారపాక ఐ టి సి వెస్ట్ గేట్ వద్ద జరిగిన తనిఖీల్లో ఈ స్మగ్లింగ్ భారీగా వెలుగులోకి వచ్చింది. పాల్వంచ డీఎస్పి సతీష్ కుమార్



2వ పేజీలో...

## విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళిక చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

విపత్తుల సన్నద్ధతపై ఎన్డీఆర్ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూలై 1 ప్రభాతవార్త

విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన దళం) అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, పడవలు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణమే స్పందించేలా




2వ పేజీలో...

## విజయ డైరీకి మంగళం?

### మొదటి పేజీ తరువాయి..

**ఖమ్మం డైరీ ని ప్రారంభించిన మాజీ సీఎం జలగం వెంగళరావు**

1970ల చివరి దశలో రాష్ట్రంలో పాల ఉత్పత్తి పెంపు, రైతులకు సరైన ధర కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వ సహకార పాల ఉద్యమం ప్రారంభమైంది. ఆ సమయంలోనే విజయా బ్రాండ్ ఏర్పడి, జిల్లాల వారీగా పాల సేకరణ కేంద్రాల్యు స్థాపించబడ్డాయి. ఖమ్మం జిల్లాలో కూడా పాల ఉత్పత్తిదారుల సంఖ్య అధికంగా ఉండటంతో విజయా డెయిరీ విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఖమ్మం జిల్లాలో డెయిరీ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తిదారులకు పెద్ద ఎత్తున లాభం చేకూరింది. రైతులు ఉదయం, సాయంత్రం సేకరించిన పాలను స్థానిక సేకరణ కేంద్రాల ద్వారా విజయా డెయిరీకి పంపించడం ప్రారంభించారు. దీనివల్ల వేలాది మంది రైతులకు నిరంతర ఆదాయ వనరు ఏర్పడింది. ఒక దశలో ఖమ్మం జిల్లా పాల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ప్రముఖ స్థానంలో నిలిచింది. జిల్లాలో వేలాది పాల ఉత్పత్తిదారులు విజయా డెయిరీకి పాలు సరఫరా చేసేవారు. భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వేల లీటర్ల పాలు సేకరించబడేవి. ఈ పాలు ప్యాకెట్ల రూపంలో ప్రజలకు అందించడంతో పాటు పెరుగు, నెయ్యి, వెన్న వంటి ఉత్పత్తులు కూడా మార్కెట్లోకి వచ్చాయి. కాలక్రమేణా ప్రైవేట్ డెయిరీల పోటీ పెరగడం, పశుగ్రాస ధరలు అధికమవడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి కారణాల వల్ల విజయా డెయిరీ కొన్ని సవాళ్లను ఎదుర్కొంది. రైతులు ప్రైవేట్ కంపెనీలకు పాలు విక్రయించడంతో ప్రభుత్వ డెయిరీలకు పాల సేకరణ తగ్గింది. అయినప్పటికీ విజయా డెయిరీపై ప్రజల నమ్మకం కొనసాగింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం విజయా డెయిరీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. 2016లో "విజయా డెయిరీ" పేరును "విజయా తెలంగాణ"గా మార్చి కొత్త లోగోను విడుదల చేసింది. పాల సేకరణ పెంపు, కొత్త అవుట్‌లెట్లు ఏర్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై దృష్టి సారించింది. ఖమ్మం విజయా డెయిరీ యూనిట్ ఆధునీకరణకు ఇటీవల ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. శీతలీకరణ కేంద్రాల అభివృద్ధి, సోలార్ విద్యుత్ వ్యవస్థలు, శుద్ధి నీటి సరఫరా, మౌలిక వసతుల మెరుగుదల కోసం చర్యలు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల ఖమ్మం విజయా డెయిరీని సందర్శించి ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఖమ్మం విజయా మిల్క్ డెయిరీ వేలాది పాల ఉత్పత్తిదారుల జీవనాధారంగా కొనసాగుతోంది.

**ఖమ్మం విజయా డెయిరీని వరంగల్‌కు తరలింపు ?**

ఖమ్మం జిల్లాలో ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన విజయా డెయిరీ యూనిట్‌ను వరంగల్‌కు తరలించే ప్రతిపాదనలు ఉన్నాయనే ప్రచారం జిల్లాలో కలకలం రేపుతోంది. ఇప్పటికే నష్టాల్లో కొనసాగుతున్న డెయిరీ పరిస్థితిపై ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఖమ్మం యూనిట్ భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. 1975లో ఖమ్మంలో రోజుకు 20 వేల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థంతో ప్రభుత్వం విజయా డెయిరీని ఏర్పాటు చేసింది. వేలాది మంది పాల ఉత్పత్తిదారులకు ఈ డెయిరీ జీవనాధారంగా మారింది. జిల్లాలోని గ్రామాల నుంచి పాలు సేకరించి ప్రాసెసింగ్ చేసి వినియోగదారులకు సరఫరా చేస్తూ పాడి పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది. డెయిరీ తరలింపు జరిగితే ఖమ్మం జిల్లాలోని వేలాది పాల ఉత్పత్తిదారులపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలు సేకరణ కేంద్రాలు దూరమవడం వల్ల రవాణా ఖర్చులు పెరగడంతో పాటు రైతులకు చెల్లింపుల్లో జాప్యం జరిగే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు. డెయిరీతో అనుబంధంగా పనిచేస్తున్న 7 గురు ఉద్యోగులు, 27 మంది కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారనుందని అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ ఖమ్మం నుంచి వరంగల్‌కు విజయా డెయిరీ తరలింపు జరుగుతుందనే ప్రచారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## ఎర్రసైన్యంతో ఎరుపెక్కిన పాతర్లపాడు

### మొదటి పేజీ తరువాయి..

సామినేని రామారావు విగ్రహావిష్కరణకు ఎర్ర సైన్యంతో , తోరణాలతో, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రేణులు రాకతో పాతర్లపాడు ఎరుపెక్కింది.. ఈ విగ్రహావిష్కరణకు ఆమె బుధవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా బృందకరత్ మాట్లాడుతూ హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎనిమిది నెలలు గడిచినా ఒక్క నిందితుడిని కూడా అరెస్ట్ చేయకపోవడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి నిదర్శనమని ఆమె విమర్శించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్న బృందా కారత్, న్యాయం కోసం ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 31న పార్టీ కార్యకర్త కామ్రేడ్ రామారావు హత్యకు గురయ్యారని గుర్తుచేసిన ఆమె, ఎనిమిది నెలలు గడిచినా దర్యాప్తులో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో పాటు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజల భద్రత, న్యాయం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అధికారంలో ఉన్నవారు బాధ్యత నుంచి తప్పించుకోలేరని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కేసు దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చట్టవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టాలంటే ఈ కేసులో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని బృందా కారత్ స్పష్టం చేశారు అంతేకాకుండా జులై జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దుచేసి బీమ్ రాంజీ పథకాన్ని అమలు చేయటం కార్మికుల హక్కులను హరించడమేనని ఆమె పేర్కొన్నారు భట్టి నీకు సిగ్గుందా... పోతినేని మధిర శాసనసభ్యులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు నిజంగా సిగ్గు ఉంటే ఈ నియోజకవర్గంలో ఒక రాష్ట్ర నాయకుడిని చంపి ఎనిమిది నెలల గడిచిన గాని ఇంతవరకు దోషులను పట్టుకోలేదంటే సిగ్గు తెచ్చుకొని తలదించుకోవాలని నియోజకవర్గంలో సభల పేరట తిరగటం సిగ్గుచేటన్నారు సిగ్గుచేటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధ్వజమెత్తారు నీకోసమే నీ పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని లేదంటే ఈ హత్య ఎనకా నీ పాత్ర ఎంతుందో స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన దుయ్యబట్టారు పాతర్లపాడు గ్రామంలో సొంత భూములు నిరుపేదలకు ఇచ్చి ఇల్లు నిర్మించి పేదల కోసం గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం పోరాటం చేసిన మహనీయుడు సామినేని రామారావును చంపటం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమే అన్నారు రామారావుని చంపించిన కాంగ్రెస్ కార్యకర్తలారా ఖబర్దార్ జాగ్రత్త కమ్యూనిస్టుల జోలికొస్తే కాలగర్భంలో కలుస్తారని ఆయన హెచ్చరించారు హంతకులను దొంగలను రౌడీలను గూండాలను పెంచి పోషించే చరిత్ర కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు రాష్ట్రంలో నీచాతి నీచమైన దుర్మార్గమైన పరిపాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబా సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు నున్న నాగేశ్వరరావు మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు మాచర్ల భారతి బండి రమేష్ బండి పద్మ చింతలచెరువు కోటేశ్వరరావు డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాల్ రావు నాయకులు దొండపాటి నాగేశ్వరావు వత్సవాయి జానకి రాములు, కొండ్రు జానకి రామయ్య దివ్వల వీరయ్య శీలం నరసింహారావు, మురళి ,సైదులు కాటబత్తిన వీరబాబు, ఓబినా బోయిన అచ్చయ్య సామినేని అప్పారావు తాళ్లూరి యాదగిరి ఆయా గ్రామాల సిపిఎం శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పక్కాగా నిర్వహించేందుకు సహకారం అందించాలి

**మణుగూరులో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో పినపాక ఈఆర్ఓ, భద్రాచలం ఐటీడీఏ పీ వో బి. రాహుల్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:**

పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఎస్.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓ) మరియు సూపర్‌వైజర్లకు పూర్తి సహకారం అందించాలని పినపాక నియోజకవర్గ ఈఆర్ఓ, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు. ఆయన బుధవారం మణుగూరు తహసిల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్, నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూన్ 25 నుండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఎల్ఓలు ఇంటింటి సర్వే ప్రారంభించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అర్హులైన ఒక ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ఓటరు జాబితాలో పేర్లు ఉండి ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారు, మృతి చెందిన వారు, రెండు చోట్ల పేర్లు ఉన్న వారి వివరాలను నిశితంగా పరిశీలించాలని కోరారు. అలాగే మాజీ ప్రజాప్రతినిధులు, వీఐపీల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని, అలా చేయడం నేరమని హెచ్చరించారు. ఇంటింటి గణన జూన్ 25 నుండి జూలై 24 వరకు, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జూలై 31న, క్లైమ్‌లు అభ్యంతరాల స్వీకరణ జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు, విచారణధ్రువీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 28 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 1, 2026న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని షెడ్యూల్‌ను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వివిధ పార్టీల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళిక చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత వరదల అనుభవంతో అధికారులు పకడ్బందీ కార్యాచరణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ కు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, కలెక్టరేట్ ఓఎస్డీ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ అధికారి రామిరెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్, కానిస్టేబుల్స్ సందీప్ రెడ్డి, ఆంజనేయులు నాయక్, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నిబద్ధతతోనే మెరుగైన ఫలితాలు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఫలితాలలో ఖమ్మం జిల్లా ఆదర్శంగా నిలవాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేందుకు ఎంఈఓలు నిరంతరం పర్యవేక్షించాలి**

**విద్యా శాఖ బలోపేతం, పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూలై 01, ప్రభాత వార్త :**



ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యార్థులకు మెరుగైన విద్య అందడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, విద్యాశాఖలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులు-ఉపాధ్యాయుల హాజరు, యూనిఫారాల పంపిణీ, యూడైస్ అప్‌డేట్, ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతులతో పాటు ప్రీప్రైమరీ తరగతుల్లో కూడా విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని సూచీల్లో ఖమ్మం జిల్లా ముందంజలో నిలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. యూడైస్ వివరాలను పూర్తిస్థాయిలో నవీకరించడంతో పాటు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల విద్యాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను తరచూ సందర్శిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచేందుకు సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం, ఆలోచించడం, నేర్చుకున్న విషయాలను సృజనాత్మకంగా వ్యక్తీకరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, ముఖ్యంగా పదో తరగతి ఫలి తాలను మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, అందరూ సంకల్పంతో పనిచేస్తే ఖమ్మం జిల్లా విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఈఓ సదానందం, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**- 20 మంది ప్రముఖ వైద్యులకు సన్మానం**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**
సమాజంలో ప్రాణాలు కాపాడే వైద్యుల సేవలు అమూల్యమైనవని రోటరీ క్లబ్ ప్రతినిధులు కొనియాడారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని రాఘవ నిలయం రెడ్డి సత్రంలో రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. క్లబ్ నూతన అధ్యక్షులు షేక్ అజీమ్, కార్యదర్శి పాపినేని శ్రీనాథ్ రాజేష్, ట్రెజరర్ కొత్త రామకృష్ణ నేతృత్వంలో పట్టణంలోని విశేష సేవలు అందించిన 20 మంది ప్రముఖ వైద్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు, వైద్యులు మాట్లాడుతూ.. దేశంలో వైద్య రంగానికి, ప్రజా ఆరోగ్యం అభివృద్ధికి డాక్టర్ బిధాన చంద్ర రాయ్ (బి.సి. రాయ్) చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన కేవలం వైద్యుడే కాకుండా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, పశ్చిమ బెంగాల్‌కు పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా విశేష సేవలందించారని గుర్తుచేశారు. ఆయన జన్మదినం, వర్ధంతి రెండూ జూలై 1 కావడం విశేషమన్నారు. సమాజానికి ఆయన చేసిన అద్భుతమైన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1961లో ఆయనకు అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో సత్కరించిందని కొనియాడారు. ఈ




వేడుకలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమయ్య, డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ అజిత్ రెడ్డి, డాక్టర్ భరణి, డాక్టర్ సంతోష్ అక్కినేని, డాక్టర్ లోకేష్ సూరపనేని, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, డాక్టర్ పవన్ రెడ్డి, డాక్టర్ గీతామాధురి, డాక్టర్ అలీనా శాంతి, డాక్టర్ రోశయ్య, డాక్టర్ శివ రాహుల్, డాక్టర్ గోపాల్ తదితరులు సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ సోమయ్య, జకరయ్య, నాగేశ్వరరావు, మధు, రఫీ, మోత్కూరు వీరయ్య, గ్లాడ్ స్టోన్, చైతన్య రెడ్డి, శేష్ కుమార్, సాగర్ తదితర రోటరీ సభ్యులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.




# భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా సమత శ్రీనివాస్

**- కార్యదర్శి, కోశాధికారిగా నరసింహ చారి, పవన్**

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**




భద్రాచలం లైన్స్ క్లబ్ 2026 27 సంవత్సరానికి నూతన అధ్యక్షురాలుగా సమత శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బుధవారం చిన్న జీయర్ మఠం లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనం కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అవుట్ గోయింగ్ అధ్యక్షురాలు పిన్నింటి కమల కుమారి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. డిస్టిక్ చైర్ పర్సన్, సీనియర్ లయన్స్ సభ్యులు డాక్టర్ ఎదవల్లి కృష్ణ నూతన కమిటీ ఇచ్చే బాధ్యతలు చేపట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఆర్ సి లయన్ పల్లింటి దేశం నూతన సభ్యులచే ప్రమాణం చేయించారు. మాజీ ఆర్ సి చావా లక్ష్మీ నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అనిర్వచనీయమని అన్నారు. ఎందరో పేదలకు విద్య,వైద్యం, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలపై కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అనంతరం లయన్ సమత మాట్లాడుతూ 32 మంది అధ్యక్షులు చూపించిన బాటలో నడిచి లయన్స్ క్లబ్ భద్రాచలం ముందుండేలా తామందరూ కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు , మాజీ అధ్యక్షులు అడుసుమిల్లి జగదీష్, డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, పరిమి సోమశేఖర్, హరిచంద్ర నాయక్, రంగారెడ్డి, జోన్ చైర్మన్ వెంకట్ రెడ్డి, రీజియన్ చైర్మన్ ఎస్ కె టి రాము, మాజీ జోన్ చైర్మన్ కురివేటి శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు, బంధుమిత్రులు హాజరై నూతన కమిటీకి సన్మానం గావించారు.

# వైద్యం అంటేనే సేవ, సేవ చేసేవారే డాక్టర్

**- చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ దినోత్సవ వేడుకలు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** వైద్యం అంటేనే సేవ చేసేవారే డాక్టర్ అని చేయూత ట్రస్ట్ ప్రతినిధులు అన్నారు. బుధవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారి డాక్టర్ నగేష్ కి మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా తో సన్మానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఒక ట్రస్టు ద్వారా అప్పుడప్పుడు సేవలు అందిస్తుంటే వైద్యులు మాత్రం నిరంతరం ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యంగా సేవలందిస్తూ గొప్పవారిగా పేరుపొందుతున్నారన్నారు. వైద్య వృత్తి దేవుడిచ్చిన వరంగా మలుసుకొని రోగులను చిరునవ్వుతో ఆప్యాయతగా పలకరించి ట్రీట్మెంట్ కు ముందు పలకరింపుతో జబ్బులు నయం చేసే గొప్ప వరం గలిగిన వారు వైద్యులని పేర్కొన్నారు. బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా గత రెండు నెలల క్రితం డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నగేష్ సేవలు అభినందనీయమని అన్నారు. రెండు నెలల కాలంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 13 కి పైగా ప్రీ



డెలివరీ చేయటం పల్స్ పోలియో వంటి కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయడంలో ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందే ప్రథమ వైద్యం తోనే ఎన్నో ప్రాణాలను నిలబెట్టిన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ట్రస్ట్ నుండి వైద్య శాఖకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా నిలబడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ వైస్ చైర్మన్ కే .నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, సభ్యులు సెనగ మల్లేష్, సిహెచ్ఓ విజయ, హెచ్వీలు రమణ, వెంకట నరసమ్మ, ఫార్మసిస్ట్ తులసి, ల్యాబ్ టెక్నీషియన్ రామ నరసయ్య,ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పి లు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

**- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలో లక్ష్మీ నగరం రామారావు పేట అంజుబాక మహాదేవపురం తదితర 15 గ్రామ పంచాయతీలలో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలంటూ బుధవారం నిరసన కార్యక్రమాలు చేసి వినతి పత్రాలను అందించారు అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య మాట్లాడుతూ వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ముఖ ఆధారిత రెండు ఫోటోలు తీసే హాజరు పద్ధతి రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు కూలీలకు పనిముట్లు అందించాలని పని ప్రదేశంలో టెంట్లు మంచినీళ్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు 15 రోజులు పని చేసిన కూలీ డబ్బులు చెల్లించాలి



ప్రతివారం ప్లే స్లిప్పులు పంపిణీ చేయాలని అన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతిరోజు కూలి 600 రూపాయలు పెంచాలని సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రానున్న రోజుల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చిలకమ్మ రైతు సంఘం మండల కార్యదర్శి బొల్లి సత్యనారాయణ సర్పంచ్ సరియం రాజమ్మ సోడి శ్రీనివాస్ రావు మహమ్మద్ బేగ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి రాజేశ్వరి మడకం మహేంద్ర నాథ్ ఉబ్బా చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో దొరికిన మతిస్థిమితం లేని మహిళ



**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని గోదావరి నదిపై గల పాతవంతెన పైనుంచి ఒక మతిస్థిమితం లేని మహిళ దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దూకటానికి పాల్పడుతున్న సమయంలో బ్రిడ్జి పైన గల వాహన చోదకులు గమనించి బిగ్గరగా అరవగా గోదావరి నది వద్ద చేపలు పడుతున్న జాలర్లు అప్రమత్తమయ్యారు. మహిళ దూకగానే మహిళను నీటి నుంచి ఒడ్డుకు చేర్చారు. మహిళ స్పృహ కోల్పోగా వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పట్టణ పోలీసులకు సమాచారం అందించగా.. ఘటనకు గల వివరాలను సేకరిస్తున్నారు.

# 3ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామం లో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల లో విద్యార్థులకు ఐ డి ఓ హాస్పిటల్ గట్టుమల్ల సిబ్బంది అనీమియా స్క్రీనింగ్ పరీక్షలను బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా 11సంవత్సరాల లోపు విద్యార్థులకు సిరప్ మరియు 11 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మాధురి చందు ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్ విజేంద్ర సింగ్ స్టాఫ్ నర్స్ శ్యామల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్

**- దుమ్ముగూడెం మండలంలో మంచినీటి సరఫరాకు అంతరాయం**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని బైరాగుల పాడు గ్రామ శివారులో మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకేజీ కారణంగా బుధవారం మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది బైరాగులపాడు గ్రామ శివారులోని ఒక రైతు తమ పొలంలో జెసిబి తో పనులు చేస్తుండగా ప్రధాన పైపులైనుకు లీకేజీ ఏర్పడింది దీంతో పెద్ద ఎత్తున మంచినీళ్లు వృధాగా పోతుండడంతో గ్రామస్తులు మిషన్ భగీరథ సిబ్బందికి సమాచారం అందించారు పర్ణశాల గ్రామం వద్ద ఉన్న మిషన్ భగీరథ ప్రధాన మోటార్లను సిబ్బంది నిలుపుదల చేశారు లీకేజీ ను అరికట్టేంతవరకు మండలంలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.

# లక్ష్మీనగరంలో పిచ్చికుక్క స్వైర విహారం

**- ముగ్గురిని కరిచి గాయపరిచిన పిచ్చికుక్క**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీ నగరం గ్రామంలో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది గ్రామానికి చెందిన ముగ్గురిని కరిచింది దీంతో బాధితులు చికిత్సల నిమిత్తం దుమ్ముగూడెం పి హెచ్ సి వెళ్లారు దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురై ఆ కుక్కను గ్రామం నుండి తరిమారు ముగ్గురిలో ఒక వృద్ధురాలి కాలుపై తీవ్రంగా గాయపరిచింది



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

**ములకలపల్లి, జూలై 1 ప్రభాతవార్త :**

అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ములకలపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి తాటి వెంకటేశ్వర్లు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తుర్రం శ్రీనివాస్, భూక్య ధర్మ, మాజీ సర్పంచులు బైటి రాజేష్, వాడే నాగరాజు, గడ్డం భవాని నతన్, ఉప సర్పంచ్ వాడే నర్సింహారావుతో పాటు కుంజా అర్జున్, వర్స చరణ్, శనగపాటి సీతారాములు, బండి కొమురయ్య, కొండవీటి



రాజారావు, ఎలమంచిలి సునీల్, గద్దం ఉదయ్, పెనుబల్లి ప్రసాద్, మడకం రమేష్, టీవీ నాగేశ్వరరావు, రింగు బాబు, మోట సునీల్, సోను, పి. సన్నీ, రాయపూడి నమిత, వివేక్, తాటి రవి, మహేష్, ఊకే అశోక్, సోడే స్వరాజు, సోడే శ్రీనివాసు, బొర్రా సుధాకర్, అజ్మీరా నాగరాజు, భూక్యా రవి, సోయం దుర్గాప్రసాద్, అజ్మీరా లక్ష్మా, దుబ్బ రామకృష్ణ, సడియం ఉదయ్, కొండ్రు అజిత్, సడియం సాయి కిరణ్, సడియం ప్రవీణ్, కాకా నాగేంద్ర, సడియం కళ్యాణ్, యాల్లోబోయిన నవీన్, కోర్స దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 1:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాసా నరేష్ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను, పేద రైతులను తీవ్ర అన్యాయానికి గురిచేస్తోందని ధ్వజమెత్తారు. గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిరంతరం తూట్లు పొడుస్తూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీల పొట్టగొట్టేలా రకరకాల సాంకేతిక కొర్రీలు పెడుతూ, ఫీల్డ్‌లోకి యంత్రీకరణను తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం క్రమంగా ఉపాధి హామీ నుంచి తప్పుకోవాలని చూస్తోందని ఆరోపించారు. అందులో భాగంగానే ఇప్పుడు గాంధీజీ పేరును తొలగించి, దాని స్థానంలో వీబీజీ రామ్ జీ అనే నూతన పథకాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దేందుకు కేంద్రం




సిద్ధమైందని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా మొండిగా జీవోలను అమలు చేయడానికే కేంద్రం మొగ్గు చూపుతోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునే వరకు పోరాటాలు ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు రెడ్డిబోయిన గోవిందు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రావబంటి కోటేశ్వరరావు, కార్మిక సంఘం మహిళా కూలీల మండల కన్వీనర్ పద్దం సుగుణ, తాటి ఇందిర, జల్లిక రాధాకృష్ణ, గార్లపాటి వెంకటి, తాటి పద్మ, బోడ అభిమిత్ర, తంబళ్ళ అశోక్ పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకులో సిబ్బంది కొరత

**- రైతన్నలకు తప్పని తిప్పలు**

**- రైతుల రుణాలు తీసుకునేదెలా**

**- తక్షణమే సిబ్బందిని ఏర్పాటు చేయాలి**

**ఆళ్లపల్లి 01 జూలై ప్రభాతవార్త:**




మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సిబ్బంది కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తగినంత మంది అధికారులు, సిబ్బంది లేకపోవడంతో రైతన్నలు వ్యవసాయ సంబంధించిన ఉన్న పట్టాపై రుణాలు బంగారం తాకట్టు పెట్టి తక్కువ వడ్డీతో రుణాలు తీసుకునే సమయంలో ఇండియన్ బ్యాంకులో సిబ్బంది కొరతతో అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. 15 రోజులు అవుతున్న కూడా ఇంతవరకు సిబ్బంది లేకపోవడంతో రైతన్నలు బంగారం ప్రైవేటు వ్యక్తులు దగ్గర తాకట్టు పెట్టి ఎక్కువ వడ్డీ తీసుకోవాల్సి న పరిస్థితులు ఏర్పడుతున్నాయని మరియు రోజువారీ బ్యాంకింగ్ లావాదేవీలు, లోన్ ప్రాసెసింగ్ మరియు రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాల నగదు జమలో తీవ్ర జాప్యం జరుగుతోందని ప్రభుత్వం రైతన్నలకుఅందించే ఆర్థిక సహాయం వారి ఖాతాలలకు జమ అయిన తర్వాత అవి పొందడానికి సిబ్బంది కొరత అడ్డం పడుతుందని రైతన్నలు సరైన సమయానికి రుణాలు




తీసుకోలేకపోతున్నారని పంట రుణాలు లేదా ఇతర వ్యవసాయ రుణాలు తీసుకునే సమయంలో సిబ్బంది లేక రోజుల తరబడి బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు., బ్యాంకులో డిపాజిట్లలో జాప్యం: కౌంటర్లు ఖాళీగా ఉండడం వలన అవసరానికి ఆసరాగా ఉపయోగపడుతుందన్న యూనియన్ బ్యాంకు సిబ్బంది కొరతతో బ్యాంకులో వ్యవసాయానికి సంబంధించిన రుణాలు పొందలేకపోతున్నామని మండల కేంద్రంలో ఉన్నది ఒకే ఒక యూనియన్ బ్యాంకని వేరే బ్యాంకుకు వెళ్లాలన్న సుమారు 40 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఎక్కువ రైతన్నలకు యూనియన్ బ్యాంకు లోనే ఖాతాలు ఉన్నాయని మండల కేంద్రంలో సుమారు 12 పంచాయతీలు రైతన్నలు ఈ బ్యాంకులోనే వ్యవసాయానికి రుణాలు తీసుకుంటున్నారని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతన్నలకు డబ్బులు ఉంటేనే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసే పరిస్థితి ఉన్నదని సిబ్బంది కొరతతో ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దాని వలన రైతులకు వడ్డీ ఎక్కువ అవుతుందని అప్పుల ఊబిలో పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సమస్యల పరిష్కారం కోసం బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సిబ్బందిని నియమించాలని, రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం మురళీకృష్ణను వివరణ కోరగా బ్యాంకులో సిబ్బంది కొరత ఉన్నదన్నది వాస్తవమేనని దీని వలన రైతులకు వ్యవసాయ రుణాలు బంగారు తాకట్టు రుణాలు ఇవ్వడానికి ఆలస్యం అవుతుందని ఈ విషయం జిల్లా అధికారులకు కూడా తెలియజేశామని అన్నారు.




## ఫుట్పాత్ ల ఆక్రమణలు తొలగించాలి...

**- మున్సిపల్ కమిషనర్‌కు జేబీపీ నేత కామేష్ ఫిర్యాదు**

**కొత్తగూడెం టౌన్, జూలై 1 ప్రభాతవార్త:**



కార్పొరేషన్ పరిధిలో ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయని, ఏంజీ రోడ్డులో ప్రభుత్వ ఫుట్‌పాత్ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ బుధవారం మున్సిపల్ కమిషనర్ సుజాతకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ ఏంజీ రోడ్డులోని ఇంటి నెంబర్లు 6 2141,62142కు చెందిన షాప్ యజమాని ఇటీవల చేపడుతున్న నిర్మాణాల్లో అవసరమైన అనుమతులు లేకుండానే ప్రభుత్వ ఫుట్‌పాత్ స్థలాన్ని ఆక్రమించి సెట్ బ్యాక్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా భవనం పక్కన ఉన్న స్థలంలో కూడా అక్రమంగా మెట్లు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాన రహదారిపై ఇలాంటి నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సాధారణ ప్రజలు చిన్నపాటి నిర్మాణాలు చేపట్టినా నోటీసులు జారీ చేసే అధికారులు, కొంతమంది విషయంలో మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పట్టణ అధ్యక్షుడు గజ్జల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు సన్మానం...

**లక్ష్మీదేవిపల్లి, జూలై 1 ప్రభాతవార్త:**

జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్యుల సేవల గొప్పతనం, ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర, సమాజానికి వారు అందిస్తున్న అమూల్యమైన సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని త్రివేణి డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్ , గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సి పాల్స్ సూర్య నారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య శుభాకాంక్షలు తెలియజేసినారు.



## ఘనంగా ఎల్హెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కొత్తగూడెం టౌన్, జూలై 1 ప్రభాతవార్త:** లంబాడీలు రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని న్యాయవాది,లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్ అన్నారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జిల్లా కన్వీనర్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడుతూ... 30 సంవత్సరాలుగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్ సారధ్యంలో గిరిజన హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం చేస్తున్న సంఘం లంబాడి హక్కుల పోరాట సమితి అని తండాల ప్రత్యేక గ్రామపంచాయతీలు, 10 రిజర్వేషన్ సాధన, గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని తదితర గిరిజన హక్కుల సాధన కోసం సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తుందని ఏజెన్సీలో 100 ఉద్యోగాలు స్థానిక గిరిజనులతో భర్తీ చేయాలని గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని లంబాడీలు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# మహా కుంభాభిషేకం స్వర్ణోత్సవాల్లో మంత్రి తుమ్మల, ఏపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్





ఎర్రుపాలెం, జులై 1, ప్రభాతవార్త:

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు జీర్ణోదరణ, ధ్వజ ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేకం కార్యక్రమములో భాగంగా ఈరోజు ఉదయం 0700 ని"లకు ప్రాత:కాల పూజలు, అనుష్టానములు, హోమములు అనంతరం నూతన ధ్వజములకు బింబశుద్ధి మరియు అధివాసములు నిర్వహించడం జరిగినది. ఈరోజు స్వామివారిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్వామివారిని దర్శించుకోవడం జరిగినది. వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రములతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగినది. ఈరోజు స్వామివారిని దర్శించుకున్న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకుళ మాత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామస్తులు భక్తులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# బోనకల్ కస్తూరిబా విద్యాలయంలో ఉద్రిక్త..

**- ఎస్ఓ-వంట సిబ్బంది వివాదంతో నిలిచిన వంట....**

**- ఆకలితో అలమటించిన 300 మంది విద్యార్థినులు..**

**- ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**




**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేబీజీవీ)లో స్పెషల్ ఆఫీసర్ (ఎస్ఓ) ఇస్లావత్ సక్కుబాయి, పాఠశాల వంట సిబ్బంది మధ్య కొనసాగుతున్న వివాదం బుధవారం తీవ్రరూపం దాల్చింది. ఎస్ఓ వ్యవహారశైలికి నిరసనగా వంట సిబ్బంది విధులకు హాజరుకాకపోవడంతో పాఠశాలలో వంట పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఉదయం విద్యార్థినులకు అందాల్సి న అల్పాహారం అందక సుమారు 300 మంది విద్యార్థినులు ఆకలితో ఇబ్బందులు పడినట్లు సమాచారం. వసతి గృహంలోనే ఉండి చదువుకుంటున్న విద్యార్థినులకు సకాలంలో ఆహారం అందకపోవడంతో వారు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పాఠశాల యాజమాన్యం, వంట సిబ్బంది మధ్య నెలకొన్న విభేదాల ప్రభావం నేరుగా విద్యార్థినులపై పడటంతో తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినుల సంక్షేమం కంటే అంతర్గత విభేదాలే ప్రాధాన్యంగా మారడం దురదృష్టకరమని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు. అలాగే విద్యార్థినుల భోజన ఏర్పాట్లలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇల్లూరుకు రూ.4 లక్షల రేణుక ఎంపీ లార్డ్స్ నిధులు..

**- కబ్రస్తాన్ పనులకు సర్పంచ్ భూమి పూజ**



మధిర జూలై 1 ప్రభాతవార్త :

రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఎంపీ నిధుల నుండి రూ4 లక్షలు ఇల్లూరు గ్రామ కబరస్తాన్ నిర్మాణానికి మంజూరైనట్లు సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో ముస్లింల స్మశాన వాటిక (కబరస్థాన్) పనులకు ఆమె భూమి పూజ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు ఎంపీ రేణుకా చౌదరి ప్రత్యేక చొరవతో నిధులను కేటాయించడం జరుగుతున్నదన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు నాయకత్వంలో గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కొనసాగుతున్నదని అన్నారు. నిధుల కేటాయింపు పట్ల ఆమె ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట వీరయ్య గ్రామ పెద్దలు దుగ్గినేని వెంకటరామయ్య జిల్లా నాయకులు బొగ్గవరపు వెంకటేశ్వరరావు కర్లపూడి అప్పారావు మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం జిల్లేపల్లి ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**మధిర జూలై 1 ప్రభాతవార్త:** మధిర మండలంలోని రాయపట్నం గ్రామంలో బీసీ కాలనీ అభివృద్ధి కోసం ఎంపీ రఘురాం రెడ్డి సహాయ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు గ్రామ సర్పంచ్ గోపి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణంతో కాలనీ ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కలగనుందనీ. ముఖ్యంగా వర్షాకాలంలో బురద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎంపీ రఘురాం రెడ్డి అలాగే పనులను పర్యవేక్షి స్తున్న గ్రామ సర్పంచ్ గోపి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

కొత్తగూడెం టౌన్, జులై 1 ప్రభాతవార్త:



నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ పెండింగ్ తక్షణమే విడుదల చేయాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాస్ పట్టణ కార్యదర్శి జలాల్ డిమాండ్ చేశారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు అనేకమందికి బేస్మెంట్ బిల్లులు పడలేదని మరికొంతమందికి గోడల బిల్లులు పడలేదని ఇండ్లు పూర్తయిన వారికి స్లాపు బిల్లులు పడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు పెండింగ్ అవుతుండడంతో ఇండ్ల నిర్మాణం ఆగిపోతుందని ఆయన పేర్కొన్నారు. బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల చేయకపోతే లబ్ధిదారులు తీవ్ర అసౌకర్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడ్రా కలెక్టర్ కార్యాలయం ప్రజా ప్రతినిధుల కార్యాలయాల ముందు ఆందోళన చేపడుతామని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు.




# ఘనంగా రామిశెట్టి రోశయ్య శతవసంతాల వేడుకలు

**- హాజరైన మంత్రి తుమ్మల, ప్రముఖులు**

మధిర జూలై 1 ప్రభాతవార్త:



మధిర పట్టణ ప్రముఖులు శత వసంతాలు పూర్తిచేసుకుని 101వ జన్మదిన వేడుకలను జరుపుకున్న కవి రచయిత విశ్రాంత ఉపాధ్యాయులు రామిశెట్టి రోశయ్య ను పెద్ద ఎత్తున ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మధిర పట్టణ శివారు ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుకోని అతిథిగా హాజరై రామిశెట్టి కి పాదాభివందనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. తుమ్మల నాగేశ్వరరావు వేడుకకు హాజరు కావడం ఆయన ఆశీర్వాదాలు తీసుకోవడం తో అక్కడికి హాజరైన వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు తుమ్మల తన హోదాను పక్కనపెట్టి శతాధిక గురువుకు పాదాభివందనం చేయడం ఆయన వ్యక్తిత్వానికి నడవడికి హుందాతనానికి నిదర్శనమని పేర్కొనడం కనిపించింది. సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటాన్ని తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని చూడడమే కాక పాలుపంచుకున్న చరిత్ర రోశయ్యదన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ యువతకు విద్యాబుద్ధులతో పాటు పోరాటం నేర్పిన మార్గదర్శిగా రామిశెట్టిని ఆయన ప్రశంసించారు. నేటి తరానికి ఇలాంటి వ్యక్తులు వారి నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి వ్యక్తులను కలిసినప్పుడు వారి ఆశీర్వాదం తీసుకోవడం గొప్ప గర్వంగా ఉంటుందని తుమ్మల పేర్కొనడం గమనార్హం. వామపక్ష భావజాలానికి అభిమానిగా ఉన్న ఆయన ఆ పరంపరను కొనసాగిస్తూ ఉపాధ్యాయ సంఘం నాయకత్వ బాధ్యతలలో అటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల కర్షకుల సమస్యలపై గొంతెత్తి నినదించిన నాయకునిగా ఈ ప్రాంతంలో రామిశెట్టి రోశయ్యకు ఒక గుర్తింపు ఉంది. అలాగే కవిగా రచయితగా తనలోని భావజాలాన్ని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఈయన రాసిన రచనలు కలంపోటుగా ప్రభుత్వ యంత్రాంగాలను కదిలించే వంటే అతిశయోక్తి కాదు. రామిశెట్టి రోశయ్య కమ్యూనిస్టులకు ఉద్యమ పోరాటాలకు పురిటిగడ్డగా బాసిలిన మధిర ప్రాంతంలో తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకొని నొప్పించక తానవ్వక అన్న రీతిలో స్వాభావికమైన విమర్శకుడిగా సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నారు. వయోభారంతో విశ్రాంతి తీసుకుంటున్న ఈయన ఇప్పటికీ మార్క్సిస్టు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి సమస్యలపై పోరాటాలకు సూచనలు నిర్దేశకాలు చేస్తుండడం ఆయనలోని తపనకు నిదర్శనం. రామిశెట్టి రోశయ్య ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకునేందుకు ప్రత్యేకించి ఇటీవల సిపిఎం పార్టీలు బివి రాఘవులు మధిరకు వచ్చి ఆయనతో కలిసి యోగక్షేమాలు తెలుసుకోవడం రామిశెట్టి రోశయ్యకు ఆ పార్టీతో జాతీయ నాయకత్వంతో ఉన్న అనుబంధాలకు నిదర్శనం. నిస్వార్థమైన రాజకీయ విధానాలతో అడుగులేసిన నాటి నాయకుల్లో ఎందరో ఉండగా వారిలో వారందరి జ్ఞాపకాల నిధిగా రామిశెట్టి నేటికీ చిరంజీవిగా కొనసాగడం గర్వనీయం. మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్ సుధాకర్ మొండితోక చెరుకూరి నాగార్జున పాటిబండ్ల సత్యంబాబు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కరివేద సుధాకర్ ఇది అనిల్ కుమార్ తన్నీరు రామకృష్ణ గంటాశీను ప్రముఖ వ్యాపార కోన జనార్దన్ రావు లతోపాటు జిల్లా నలుమూలల నుండి పలువురు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకి సంక్షేమ పథకాలు కల్పించాలి...

**- పాత్రికేయ వృత్తి కత్తిమీద సాములాంటిది**

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) డివిజన్ మహాసభలో ఎమ్మెల్యే కూనంనేని**

**- జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలి : జిల్లా అధ్యక్షుడు జేవీ రత్నం**

**పాల్వంచ, జులై 1 ప్రభాతవార్త:** పాత్రికేయ వృత్తి కత్తిమీద సాములాంటిదని అన్నారు. వార్తలు రాసే సమయంలో పూర్తి అవగాహనతో వ్యవహరించాలని, వ్యక్తులపై కాకుండా ప్రభుత్వ పనితీరుపై నిఘా పెట్టి ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, ఇళ్ల స్థలాల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలే ప్రధాన లక్ష్యంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) డివిజన్ మహాసభ బుధవారం కొత్తగూడెంలో జరిగింది. ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొని పలు కీలక అంశాలపై



సభను అలకరించిన నేషనల్ కౌన్సిల్ మెంబర్ పీవీ.రమణ రెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, జిల్లా కార్యదర్శి రమేష్,




కొత్తగూడెం డివిజన్ మహాసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు జేవీ రత్నం మాట్లాడుతూ... జిల్లాలోని జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, త్వరలో అన్ని కమిటీలను పూర్తి చేసి సభ్యులకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కార్యదర్శి జునుమాల రమేష్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య సంవత్సరాలుగా పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుడు కొత్వల శ్రీనివాస్ మాట్లాడుతూ... జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ నాయకుడు రెడ్డి మల్ల నవీన్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టు ఆనంద్ మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ వృత్తి బాధ్యతల్లో నిమగ్నమై ఆరోగ్యం, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్నామని అన్నారు. వృత్తితో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, ఇళ్ల స్థలాల కేటాయింపు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై తీర్మానాలు చేసి, వాటి సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నాగచంద్ర, కోశాధికారి రజేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో... ఉరేసుకొని మహిళా ఆత్మహత్య

**పాల్వంచ టౌన్, జులై 1 ప్రభాతవార్త:** పిల్లల చదువు విషయంలో వచ్చిన మనస్పర్థల కారణంగా మహిళా క్షణికావేశంలో ఉరేసుకుని ఆత్మహత్యకు కారణమైంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా గుంటాల గ్రామంలో కు చెందిన భావన సుప్రియ (30) తో పాల్వంచ పట్టణంలోని అయ్యప్ప నగర్ కు చెందిన నక్క దుర్గారావు కు 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు పెద్ద కుమారులు. పిల్లల్ని గత ఏడాది చదివించిన పాఠశాలలో కాకుండా ఈ విద్యా సంవత్సరంలో తమ ఇంటికి సమీపంలో ఉన్న ప్రైవేట్ స్కూల్లో జాయిన్ చేశారు. అయితే



పిల్లలు ఇద్దరు ఈ పాఠశాలకు వెళ్ళమని తమను మరల పాత పాఠశాలలోనే జాయిన్ చేయాలని మొండికేశారు. దీంతో దుర్గారావు మరలా పాత స్కూల్లోనే పిల్లలను జాయిన్ చేశాడు. ఈ విషయం భార్యాభర్తలిద్దరి మధ్య గొడవకు కారణమైంది. బుధవారం ఉదయం కూడా తన మాట ప్రకారం అయ్యప్ప నగర్ లోని పాఠశాలలో జాయిన్ చేయాలని భార్య చెప్పిన భర్త వినకుండా పిల్లల్ని స్కూలుకు తీసుకెళ్లడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మృతురాలు ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పిల్లలు స్కూల్లో దించి ఇంటికి రాగా భార్య ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోవడం చూసి కేకలు పెట్టాడు. వెంటనే చుట్టుపక్కల వారు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు






**కొత్తగూడెం, జులై 1 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక సింగరేణి హాస్పిటల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యం.జె.ఎఫ్ లయన్ డిస్ట్రిక్ అడ్వైజర్ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమములో సి.యం.ఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ పాల్గొన్నారు,కొత్తగూడెం ప్రముఖ డాక్టర్లు డాక్టర్ మోహన్ బాబు,డాక్టర్ నాగరాజు,డాక్టర్ ఉదయ్ భాను, డాక్టర్ విజయ్ కుమార్ లను కూడా సన్మానించిన అనంతరం ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... ఈ దేశానికి డాక్టర్స్ దేవుళ్ళు అనేక మంది అనేక వ్యాధులతో డాక్టర్స్ దగ్గరికి వెళతారు వారు వారికి వ్యాధి తగ్గే వరకు కూడా వారికి సలహాలు సూచనలు ఇచ్చుకుంటూ వారి వ్యాధి కి తగ్గ ట్యాబ్లెట్ ఇంజెక్షన్ ఇస్తూ వారికి వ్యాధి నుండి కాపాడుతారు డాక్టర్లు కూడా చాలా ఓపికతో అనేక రోగాలకు చికిత్స అందించి వారికి దేవుడు లా మారారు అని వారి సేవలు కొనియాడారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలు చేయడం ఆనందంగా ఉంది రాబోవు రోజుల్లో లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ఎడవల్లి కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో క్యాంప్ కన్వీనర్ మం.జె.ఎఫ్ లయన్ జె.బి మోహన్ రీజన్ ఛైర్పర్సన్ యం.జె.ఎఫ్ లయన్ రాజేశ్వరరావు, జోన్ ఛైర్పర్సన్ లయన్ సమాధానం నీతా,,లయన్ బాబు రావు,లయన్ గోవర్ధన్,లయన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు...

**పాల్వంచ, జులై 1 ప్రభాతవార్త:**





టీయూడబ్ల్యూజే (ఐజేయు) డివిజన్ మహాసభ బుధవారం కొత్తగూడెం లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జేవీ రత్నం నూతన కమిటీని ప్రకటించారు. కొత్తగూడెం డివిజన్ అధ్యక్షుడిగా అబ్బురాం, ఉపాధ్యక్షులుగా సంజీవ్ కుమార్, కుమార్, చంద్రశేఖర్, లక్ష్మణ్, కార్యదర్శిగా సామ్సన్, సహాయ కార్యదర్శిలుగా వెంకటనారాయణ, నవీన్ రెడ్డి, మురళీకృష్ణ, కోశాధికారిగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిషోర్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా బండి సత్యనారాయణ, వజ్జా చంద్రశేఖర్, సందీప్, బరిగెల భూపేష్, రమేష్ లను ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గానికి డివిజన్ నూతన కమిటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గరీబ్‌పేటలో ఉచిత వైద్య శిబిరం

**- గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుల పిలుపు**

**- ప్రారంభించిన సర్పంచ్ దివ్య తేజ**

**సుజాతనగర్, జూలై 1 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని గరీబ్‌పేట గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామ సర్పంచ్ దివ్య తేజ ఉపేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనుంది. ఈ శిబిరాన్ని జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సాయి రామ్ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన వైద్య సలహాలు అందించనున్నారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహం, కాలేయ సంబంధిత వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు, మహిళలు, వృద్ధులు, పిల్లలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత వైద్య సలహాలు అందించనున్నారు. అవసరమైతే తదుపరి చికిత్స కోసం వైద్యులు తగిన సూచనలు చేయనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య తేజ ఉపేందర్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిపుణుల వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు కాలేయ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి గరీబ్‌పేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు





**ఖమ్మం వైద్య విభాగం, జులై 1(ప్రభాతవార్త):**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా లో ని, ప్రోగ్రాం ఆఫీసర్స్ కి , ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అత్యంత విలువైనవని పేర్కొన్నారు. జిల్లాలోని వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది, కృషితో, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నీ జిల్లాను ముందంజలో ఉంచాలని కోరడం జరిగింది.అనారోగ్య సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ, తమ వ్యక్తిగత జీవితాన్ని సైతం పక్కనబెట్టి నిరంతరం సేవలందిస్తున్న ప్రతి వైద్యుడు సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు. అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధుల సమయంలో వైద్యులు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు,రోగుల పట్ల మానవీయ దృక్పథంతో, నిబద్ధతతో,సేవాభావంతో వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యుని బాధ్యత అని తెలిపారు.ప్రజలు కూడా వైద్యుల పట్ల గౌరవం, విశ్వాసం కలిగి వైద్య సూచనలను పాటించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లాలో ని, ప్రోగ్రాం ఆఫీసర్స్ ల ను, పూల మొక్కలు మరియు శాలువాలతో సత్కరించి,అనంతరం వైద్యులు రోగులకు మరింత నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుమాధవ్ రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్షీ ్మనారాయణ, డాక్టర్ మోతియా, ఏవో మమత, డెమో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డెమో కెవి రాజు, సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు,హెచ్ ఈ ఓ పుల్లయ్య, డివిఎల్ఎం రమణ,ఎస్ ఓ వీరయ్య, డి డి ఎం నాగరాజు, డిపిఓ దుర్గ, డిపిహెచ్ఎన్ఓ శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ ఖాదర్ బి,ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## వైద్యుల సేవలు అమూల్యమైనవి

**- విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల సంఘం**

**- డాక్టర్స్ డే సందర్భంగా స్తంభాద్రి హాస్పిటల్ వైద్యులకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఘన సత్కారం**

**ఖమ్మం వైద్య విభాగం,జులై 1(ప్రభాతవార్త):**





సమాజం లి వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని విశ్రాంత పోలీస్ ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. రాధకృష్ణమూర్తి,రుద్ర వెంకటనారాయణ అన్నారు.జులై మొదటి రోజు డాక్టర్స్ డే సందర్భంగా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ వైద్యులకు,నగరంలోని డాక్టర్స్ లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నందుకు డా. పేర్ల హర్ష తేజ, డా. పేర్ల నవ్య శ్రీ లలిత, డా. గట్టినేని సురేష్, డా. మేదరమెట్ల అనిల్ కుమార్, డా. కొల్లు శ్రీహర్ష, డా. డోగిపర్తి కృష్ణ సుమంత్, డా. రాఘవేంద్ర గుమ్మడి డా. చావా సృజన, డా. యస్మితలను దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అదేవిధంగా సీనియర్ వైద్య నిపుణులు డా. కన్నెకంటి శివరామకృష్ణ, సీనియర్ యూరాలజిస్ట్ డా . గురునాథరావు, అలాగే ఎండోక్రైనాలజిస్ట్ డా. పత్తి గణేష్లను కూడా డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ముఖ్యంగా విశ్రాంత పోలీసు అధికారుల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ, సంఘ కోశాధికారి కే. సోమయ్య, ఉపాధ్యక్షులు ఎస్. సంజీవరావు, బి. నాగేశ్వరరావు, విశ్రాంత అదనపు ఎస్పీలు బి. అశోక్ కుమార్, ఆర్. సాయిబాబా, విశ్రాంత అధికారులు ఎం. ప్రసాద్ రావు, వైభోగేశ్వరరావు, ఎన్.వి.జి.కె. ప్రసాద్, డి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 1, ప్రభాతవార్త:**



సమాజ ఆరోగ్య పరిరక్షణలో విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులకు కృతజ్ఞతలను తెలియజేస్తూ త్రివేణి పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి భారతరత్న డాక్టర్ బిదన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వంటి కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ..వైద్యులు మానవాళికి దైవంతో సమానమని, వారి సేవలు ఎంతో అమూల్యమైనవని, సమాజానికి సేవలందిస్తున్న ప్రతి వైద్యునికి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా త్రివేణి యాజమాన్యం డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్, డాక్టర్ ప్రియాంక రెడ్డి, డాక్టర్ జాబిశెట్టి గౌతం, డాక్టర్ జాబిశెట్టి రేణుక వంటి పలువురు ప్రముఖ వైద్యులని కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా ,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** సైబర్ జాగృత దివస్ లో భాగంగా బుధవారం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్. ఆర్. వి. ఫణీందర్ ఖమ్మం సూచనల మేరకు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ తీ.రవి కుమార్ సైబర్ నేరాలపై, అవగాహన కార్యక్రమాన్ని గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ , ఖమ్మం లో నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించినారు . దీనిలో భాగంగా ఐడెంటిటీ తెఫ్ట్ ఫ్రాడ్, బాస్ స్కామ్ , టాస్క్ ఫ్రాడ్ ,ఆన్లైన్ నకిలీ ఆఫర్ బుక్కింగ్ ఫ్రాడ్ , డెలివెరి ఫ్రాడ్, , లోన్ యాప్ అర్రాస్మెంట్ / బ్లాక్ మెయిల్ , డిజిటల్ అరెస్టు ,ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్ , ఆన్లైన్ సేఫ్టీ టిప్స్ , ఏపీకే ఫైల్ ఫ్రాడ్,సెక్యూరిటీ టిప్స్ గురుంచి తెలిపారు. ఎవరు అయిన సైబర్ క్రైమ్ కి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో కేసు నమోదు చేయాలి అని తెలిపారు. వాట్సాప్ , టెలిగ్రామ్ యాప్ లలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు అని, ఓటిపి లు, బ్యాంక్ వివరాలు షేర్ చేయకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమములో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఎస్. ఐ. . విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ రత్న కుమారి, కాలేజీ ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు హాజరు అయ్యారు.

## బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**- మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్**

**ఖమ్మం జూలై 1 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో భిక్షాటన చేసే వయో వృద్ధుడు(80) బుధవారం మృతి చెంది రోడ్డు వెంట స్థానికులకు కనిపించడంతో,స్థానిక ప్రజలు బాలు చారిటబుల్ ట్రస్ట్ బృందానికి ఫోన్ చేసి మృతుని వివరాలు తెలియజేశారు. సమాచారం అందుకున్న ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు ఘటన స్థలానికి చేరుకుని వృద్ధుని కుటుంబ సభ్యులతో మాట్లాడగా,వారికి అంత్యక్రియలు చేసే ఆర్థిక స్తోమత లేదని చెప్పారు.దింతో స్పందించిన బాలు...మృతుడి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ట్రస్ట్ సొంత ఖర్చులు వెచ్చించి ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో ఉచితంగా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి బాలు చారిటబుల్ ట్రస్ట్ మానవత్వం చాటుకుంది.అంత్యక్రియల కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్.ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, జి.చుక్కయ్య, కె.కాశయ్య, కె.సీతారాములు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## "చిన్నారులే వైద్యులైన వేళ"

**- స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 1, ప్రభాతవార్త:**




వైద్యాన్ని మహా యజ్ఞంగా భావించి తన వద్దకి వచ్చిన ప్రతి ప్రాణాన్ని కంటికి రెప్పలా కాపాడుకునే ప్రత్యక్ష దైవం వైద్యుడే అని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు మానవ జీవితంలో వైద్య వృత్తి గొప్పతనాన్ని చాటి చెప్పారు.ఉపాధ్యాయులు చిన్నారులకి వైద్యులు ఎంత విలువైన వారు అనేది వివరించారు.అనంతరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలోని పేరెంట్స్ వైద్య వృత్తి లో రాణిస్తూ,రోగులకు విశేష సేవలు అందిస్తున్న పలువురు వైద్యులకి మెమెంటో లతో సత్కరించటం జరిగింది.

## ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 01:**

అశ్వాపురం మండలం హెవీ వాటర్ ప్లాంట్ కాలనీకి చెందిన యార్లగడ్డ సువర్ణలత అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మృతురాలి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సువర్ణలత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం బాధాకరమని పేర్కొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు



కందుల కృష్ణార్జున రావు,ఊసా అనిల్ కుమార్, వేములపల్లి రమేష్, వేములపల్లి కృష్ణార్జున రావు, నర్రా సంపత్, కిలారు శేషగిరి, బోళ్ళ ఖాదర్ బాబు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాలల మహా ర్యాలీని విజయవంతం చేయండి

**- మాలమహానాడు జిల్లా ఇంచార్జ్ దామాల సత్యం**

**- అశ్వాపురంలో గోడపత్రిక ఆవిష్కరణ**

**అశ్వాపురం,ప్రభాతవార్త,జులై 01:**

జూలై 12న భద్రాచలంలో నిర్వహించనున్న మాల, మాల ఉపకులాల మహా ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ అశ్వాపురం మండల మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం అశ్వాపురం సెంటర్ లో మహా ర్యాలీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలవుతున్న రోస్టర్ విధానం వల్ల మాల, మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ విధానంలో ఉన్న లోపాలను ప్రభుత్వం వెంటనే సవరించి మాల, మాల ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం జూలై 12న భద్రాచలంలో నిర్వహించే



మహా ర్యాలీలో పెద్ద ఎత్తున మాల, మాల ఉపకులాల ప్రజలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ దామాల సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌలరాజ్, జిల్లా నాయకులు భయ్యన వీరబాబు,వరద సాయికుమార్,జిల్లా కార్యదర్శి మేకల భాస్కర్, కాలవ శాంసన్,కాపుల ప్రశాంతి, బెంది శిరీష, రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా వనజీవి రామయ్య జయంతి

**- మొక్కలు నాటిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:**

మణుగూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పద్మశ్రీ వనజీవి రామయ్య జయంతి వేడుకలను శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణకై లక్షలాది మొక్కలు నాటిన వనజీవి రామయ్య సేవలు



భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను నాటడమే కాకుండా, దానిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:**

మణుగూరు మండలంలోని సమితి సింగారం రిక్షా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్‌ను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, అవును అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రాష్ట్ర నాయకులు, మహిళా అధ్యక్షురాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01**

పే అప్‌గ్రేడేషన్‌ను తక్షణమే అమలు చేయాలని, గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీ ఆర్ పీ )ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులు చేపట్టిన నిరసన బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ ఆందోళనకు పలువురు ఉన్నతాధికారులు స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రత్యక్ష మద్దతు ప్రకటించారు. యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తామని సీఎంఓఏఐ (సీ ఎం వో ఏ ఐ ) మణుగూరు ఏరియా శాఖ స్పష్టం చేసింది.

మూడో రోజు నిరాహార దీక్షలో అధికారులు గ్రంధి శ్రీనివాస్, ఎం. నర్సింహారావు, మహమ్మద్ ముజాహిద్, పాపారావు, కిరణ్ కుమార్, రామకృష్ణ, సైదులు, వెంకటేశ్వర్లు, నవ్య, అంజలి తదితరులు




కూర్చున్నారు. పలువురు తోటి అధికారులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు




## దోసపాటి నివాసంలో తేనేటి విందులో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్

**అశ్వాపురం,ప్రభాతవార్త,జులై 01;**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ (అదనపు కలెక్టర్ )వేణు గోపాల్ బుధవారం మణుగూరు పర్యటనలో భాగంగా మార్గం మధ్యలో అశ్వాపురం లోని ప్రముఖ వ్యాపార వేత్త దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు కలెక్టర్ వేణుగోపాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందచేశారు.

## మానవసేవే - మాధవసేవ

**- వైద్యులు వేణు**

**పినపాక,ప్రభాతవార్త,జూలై 1:**

మానవసేవే మాధవసేవ అని జానంపేట ప్రభుత్వ వైద్యులు వేణు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు వేణు బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలకు పలు సూచనలు చేశారు. కలుషిత నీటిని తాగకుండా మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, జ్వరం, విరేచనాలు, దగ్గు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి, వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తే వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని వేణు తెలిపారు. తన తోటి వైద్యులకు, సిబ్బందికి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్ బీ ఐ 71వ వార్షికోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:**

మణుగూరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీ ఐ ) శాఖలో 71వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ యుగంధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ఖాతాదారులకు నిరంతరం మెరుగైన, నమ్మకమైన సేవలు అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అఖిల్, బ్యాంక్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నారు.



# బుక్ స్టాల్స్ దోపిడీపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మార్వోకు పీడీఎస్‌యూ వినతి

**ఇల్లందు అర్బన్, జూలై 1, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలోని బుక్ స్టాల్ వ్యాపారస్తులు పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని, దీనిపై సంబంధిత అధికారులతో పాటు బుక్ స్టాల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకుడు గంగాధర గణేష్ మాట్లాడుతూ, పట్టణంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తమ కరికులం పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు రాజేష్, రమేష్, సతీష్ బుక్ స్టాల్స్‌లో మాత్రమే లభిస్తాయని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలు, బుక్ స్టాల్ వ్యాపారస్తులు కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని అన్నారు. పాఠ్యపుస్తకాలపై గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) ముద్రించకుండా రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారని, ఇది విద్యాశాఖ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. ఇంత



బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వ్యాపారుల అక్రమాలు మరింత పెరుగుతున్నాయని విమర్శించారు. అధిక ధరల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలవుతున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న ఈ భారాన్ని తగ్గించేందుకు తహసీల్దార్ చొరవ తీసుకుని సంబంధిత బుక్ స్టాల్స్, విద్యాసంస్థలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శ్రావణి, ఆయూష్ పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి

**- ఇల్లెందులో కార్మిక సంఘాల ఐకాస ఆధ్వర్యంలో నిరసన**

**ఇల్లందు అర్బన్, జూలై 1, ప్రభాతవార్త:**




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, 12వ జేబీసీసీఐ (వేతన బోర్డు) సమావేశాన్ని తక్షణమే నిర్వహించాలని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ జాతీయ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లందు సింగరేణి వర్క్‌షాప్ వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీవైఎస్ కల్వోటికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జేఏసీ నాయకులు




నజీర్ అహ్మద్, అబ్దుల్ నబీ, ఎల్. మధు, బాల ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో 4 లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయబోమని తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులన్నింటినీ సింగరేణికే కేటాయించేలా కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 30తో 11వ వేతన బోర్డు గడువు ముగిసినందున, 12వ జేబీసీసీఐ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి కార్మికుల వేతన సవరణ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఇల్లందు ప్రాంత భవిష్యత్తు కోసం పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని, గ్రామీణ ప్రజల ఉపాధికి భరోసా కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీనివాస్, అబ్బాస్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

**ఇల్లందు అర్బన్, జూలై 1, ప్రభాతవార్త:**



విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు సింగరేణి ఎయిడెడ్ హైస్కూల్‌లో 9వ, 10వ తరగతి విద్యార్థులకు బుధవారం "అంతరిక్ష విజ్ఞానం" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. పూల్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇస్రో మాజీ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, మాజీ శాస్త్రవేత్త గంగి వెంకట నారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత అంతరిక్ష ప్రయాణం ప్రారంభ దశ నుంచి ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించారు. ఉపగ్రహాల వినియోగం, చంద్రయాన్, గగన్‌యాన్ వంటి ప్రతిష్ఠాత్మక అంతరిక్ష కార్యక్రమాల విశేషాలను వివరించడంతో పాటు, భవిష్యత్తులో అంతరిక్ష రంగంలో ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శాస్త్ర-సాంకేతిక రంగంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. అంతరిక్ష విజ్ఞానానికి సంబంధించిన శాస్త్రీయ సూత్రాలు, ఆధునిక సాంకేతికత, అంతరిక్ష పరిశోధనల ప్రాముఖ్యతను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై చైతన్యం పెంపొందించడంతో పాటు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కల్పించడంలో ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. రవీందర్, ఎ. శ్రీనివాస్, డి. తిరుపతితో




పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు: విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు సింగరేణి ఎయిడెడ్ హైస్కూల్‌లో 9వ, 10వ తరగతి విద్యార్థులకు బుధవారం "అంతరిక్ష విజ్ఞానం" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. పూల్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇస్రో మాజీ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, మాజీ శాస్త్రవేత్త గంగి వెంకట నారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత అంతరిక్ష ప్రయాణం ప్రారంభ దశ నుంచి ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించారు. ఉపగ్రహాల వినియోగం, చంద్రయాన్, గగన్‌యాన్ వంటి ప్రతిష్ఠాత్మక అంతరిక్ష కార్యక్రమాల విశేషాలను వివరించడంతో పాటు, భవిష్యత్తులో అంతరిక్ష రంగంలో ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శాస్త్ర-సాంకేతిక రంగంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. అంతరిక్ష విజ్ఞానానికి సంబంధించిన శాస్త్రీయ సూత్రాలు, ఆధునిక సాంకేతికత, అంతరిక్ష పరిశోధనల ప్రాముఖ్యతను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై చైతన్యం పెంపొందించడంతో పాటు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కల్పించడంలో ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. రవీందర్, ఎ. శ్రీనివాస్, డి. తిరుపతితో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# నకిలీ విత్తన విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఇల్లందు అర్బన్, జూలై 1, ప్రభాతవార్త:**



ఇల్లందు పట్టణ కేంద్రంలో ఏఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు రామచందర్ అధ్యక్షత వహించగా. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బానోత్ ఊక్లా. సన్న పొమ్మన్న. న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ జిల్లాలో రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని. న్యూ డెమోక్రసీ అశోక్ అన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నామమాత్రంగా జరుగుతున్నాయని, దీంతో నకిలీ విత్తన మాఫియా యథేచ్ఛగా వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించడం కాకుండా, ప్రతిరోజూ మండలాల వారీగా పర్యటిస్తూ నిరంతర నిఘా కొనసాగించాలని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వయంగా రంగంలోకి దిగి ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ప్రతి ఫెర్టిలైజర్ దుకాణంలో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాటిలో లైసెన్స్ వివరాలు, విక్రయానికి అనుమతి పొందిన విత్తన కంపెనీల పేర్లు, అందుబాటులో ఉన్న విత్తన రకాలు, స్టాక్ వివరాలు, ధరలు మరియు సంబంధిత అధికారుల ఫిర్యాదు నంబర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు. ముఖ్యంగా పత్తి విత్తనాల విక్రయంలో అనుమతి పొందిన కంపెనీల విత్తనాలే విక్రయిస్తున్నారా అనే అంశంపై ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రైతులు భారీ పెట్టుబడులతో సాగు ప్రారంభించే ముందు నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ముందస్తు చర్యలు చేపట్టి రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రధానంగా గోదారి లోయ పరివాహ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతాల్లో ఫోన్ సిగ్నల్ లేకపోవడం వలన యూరియా యాప్ ద్వారా రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారు అందుకునే ప్రభుత్వం తక్షణమే ఆ యాప్ను రద్దుచేసి రైతులకు ప్రత్యామ్నాయం చేయాలని హెచ్చరించారు దుక్కి మందులు అన్నీ కూడా రైతులకు ఇబ్బంది తలెత్తకుండా రైతుకు సరిపడా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పడిగా మంగన్న. గోగ్యాల పాపారావు. ఈ సం శ్రీను. కోరం కాంతమ్మ . శివ తదితరులు పాల్గొన్నారు.

# 15 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సంతోష్ పాసి..

**ఇల్లందు అర్బన్, జులై 1, ప్రభాతవార్త :**

15 వ వార్డు కౌన్సిలర్ సోనీ భాయ్ సుదర్శన్ కోరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వార్డు కార్యవర్గ సమావేశంలో వార్డు అధ్యక్షుడిగా సంతోష్ పాసి ని ఎన్నుకున్నారు. సెక్రటరీగా కిరణ్ కుమార్ పాసి, మహిళ అధ్యక్షురాలుగా అనిత పాసి, సెక్రటరీగా లక్ష్మి మని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బోళ్ళ సూర్యం, 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్, 20 వార్డు కౌన్సిలర్ జాఫర్, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ కోరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన విబి రాంజీ పథకాన్ని ఉపసంహరించుకోవాలి

*దమ్మపేట, జూలై 1 (ప్రభాతవార్త):*

విబి రాంజీ పథకం ఉపాధి హామీ కూలీల ఉపాధిని దెబ్బతీస్తుందని ఈ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. బుధవారం దమ్మపేట గ్రామపంచాయతీ ఎదుట




ఉపాధి కూలీల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సర్పంచ్ పగడాల రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఉపాధిహామి చట్టం వలన పని లేని రోజుల్లో ఈ చట్టం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అట్లాంటి చట్టాన్ని మోడీ ప్రభుత్వం తొలగించి పేదల నోటి కాడ బువ్వను లాగేస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించాలని ఉపాధి హామీ కూలీలకు రూ.600ల వేతనం 200 రోజుల పని దినాలు కల్పించాలని విబిజి రాంజీని పథకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, ఉపాధి కూలీలు మద్ది రావమ్మ, భాగ్యలక్ష్మి ృ, నాగేశ్వరమ్మ, లక్ష్మి ృ, మహాలక్ష్మి ృ. ధనలక్ష్మి ృ, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ అంకిత్**

*అశ్వారావుపేట రూరల్, జూలై 1 (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వారి హాజరు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది ఎన్ని



షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న మహిళల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ వార్డును సందర్శించి మూడు షిఫ్టుల్లో రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష ్యం వహించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు

## చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలు

*అశ్వారావుపేట రూరల్, జూలై 1 (ప్రభాతవార్త):*

అశ్వారావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల భాస్కరరావు ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు, చార్టర్డ్



అకౌంటెంట్లను శాలువాలతో, పూలమాలలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. సమాజానికి వైద్యులు అందిస్తున్న ఆరోగ్య సేవలు, సీఏలు అందిస్తున్న ఆర్థిక సేవలు అమూల్యమైనవని అధ్యక్షులు భాస్కరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన వైద్యుల త్యాగం మరువలేనిది. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచి పారదర్శకతను పెంచుతున్న సీఏల కృషి అభినందనీయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సభ్యులు, పట్టణ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి

*అశ్వారావుపేట అర్బన్, జూలై 1 (ప్రభాతవార్త):*



నేటి నుండి అమలు చేస్తున్న విబిరామ్‌జి పథకాన్ని నిలుపుదల చేసి పాత ఎనఆర్‌జిఎస్ పథకాన్నే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య కోరారు. బుధవారం ఎఐఎడబ్ల్యూయు, సిఐటియు, ఎఐకెఎస్‌ల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాల్లో వినతులు అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ కొత్త పథకం తో ఉపాధి కూలీలకు సరైన కూలీ పడదు అని, పాత పద్ధతి లోనే చట్టం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి హామీ కల్పించాలని డిమాండ్ చేశారు.

## వృద్ధాశ్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి జన్మదిన వేడుక

*అశ్వారావుపేట అర్బన్, జూలై 1 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం అశ్వారావుపేట అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో



మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన తాటి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకురాలు భవానికి రూ.10 వేల రూపాయలను తాటి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూక్య ఉదయ జ్యోతి, మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు, వినాయకపురం మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, ఉపాధ్యాయుల సూర్యప్రకాష్ రావు, రామారావు, జక్కుల రాంబాబు, రఘురాం, ఈదర రాంబాబు, బొల్లి కొండ చెన్నారావు, మిద్దెన కొండయ్య, శ్రీకాళహస్తి, మల్లేశ్వరరావు, బాలి కిరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లో వైద్యులకు సిబ్బంది సన్మానం..

*తల్లాడ జూలై 1 :(ప్రభాతవార్త*

డాక్టర్స్ డే ను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్ కె ప్రత్యూషను అలాగే పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్లైన డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ మహేష్ డాక్టర్ గోపి డాక్టర్ విజయ్ డాక్టర్ డి నీష్మ లను బుధవారం ఆస్పత్రి సిబ్బంది సన్మానించారు సాధారణంగా వైద్యులను స్వచ్ఛంద సంస్థలు అప్పుడప్పుడు సన్మానించే ఆనవాయితీ ఉండగా దానికి భిన్నంగా తొలిసారి ఆసుపత్రి లో విధులు నిర్వహించే ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సిబ్బంది తొలిసారిగా 6 వైద్యులను సన్మానించడం చర్చనీయాంశంగా మారింది ఈ కార్యక్రమంలో హెచ్ వి టి భద్రమ్మ రూన్సీ అమృతరాజు పాల్గొన్నారు

**....వైద్యులను సన్మానించిన లైన్స్ క్లబ్ బిజెపి....**



డాక్టర్స్ డే ను పురస్కరించుకొని బుధవారం ఆస్పత్రిలో లైన్స్ క్లబ్ మరియు తల్లాడ వార్డు సభ్యులు వైద్యులను సన్మానించి అభిమానం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో పెరిక కిరణ్ షేక్ అహ్మద్ పాల్గొన్నారు




## ఘనంగా తాటి జన్మదిన వేడుకలు

*దమ్మపేట రూరల్ జూలై 1 (ప్రభాతవార్త :*

అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో



ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు విచ్చేసిన మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి వెంకటేశ్వర్లు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ బాబు, పానుగంటి రాంబాబు, మురహరి రాంబాబు, సత్యానారాయణ, రవి, పానుగంటి చిట్టిబాబు, రవీంద్ర, పాకనాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రైతులకు కొండంత అండమాజీ జెడ్పిటిసి పైడి, కొయ్యల

*దమ్మపేట రూరల్ జూలై 1 (ప్రభాతవార్త :*





రైతు భరోసాఖిఖి రైతులకు కొండంత అండని మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొయ్యల అచ్యుతరావు అన్నారు. వారు మాట్లాడుతూ సకాలంలో అందుతున్న పెట్టుబడి సాయం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా నిధులు నేరుగా రైతులు ఖాతాల్లో జమ అవుతుండడంతో అన్నదాతలకు విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు డీల పడాల్సి న అవసరం లేదన్నారు. గతంలో అప్పుల కోసం బ్యాంకు చుట్టూ, దళారులు చుట్టూ తిరిగిన రైతులు నేడు నిశ్చింతగా సాగు పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. రైతు భరోసా తో రైతులు కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఈ సందర్భంగా రైతు భరోసా రైతులకు సకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వి బి జి రామ్ జి ట్టాన్ని రద్దు చేయండి

**మండల వ్యాప్తంగా కార్యదర్శులకు వినతులు..**

*తల్లాడ జూలై 1 :(ప్రభాతవార్త*

వి బి జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తల్లాడ మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించారు పెరుగుతున్న తరులకు అనుగుణంగా రోజుకు 600 రూపాయలు కేటాయించి ఏడాదికి 2 00 రోజుల పని దినాలు కల్పించాలని మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 27 గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో పులి కృష్ణయ్య. నల్లమోతు మోహన్రావు, సాయినేని ప్రకాష్ రావు ,ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించారు



## వి బి జి రామ్ జి చట్టం రద్దుకై ఉద్యమించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు డిమాండ్.

*.వైరా టౌన్ జులై 1 (ప్రభాత వార్త)*

గత యూపీఏ ప్రభుత్వం వామపక్షాల మద్దతు తో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను నేటి బిజెపి ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందని పేద ప్రజలకు అన్యాయం చేసే విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు ఇవి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మెమోరాండంలు ఇవ్వడం జరిగింది. లింగన్నపాలెం, విప్పలమడక గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో రెక్కాడితే గాని డొక్కాడని అనేకమంది పేద ప్రజలు గ్రామీణ ఉపాధి పథకంలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని. అలాంటి పేదలకు విబిజీ రాలజీ చట్టంతో ఉపాధి కోల్పోవటమే కాక చట్టంలో కల్పించిన హక్కులు సౌకర్యాలు కోల్పోయి పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీ పనులకు 95 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది. పనుల్లో కోత విధించటం కొరకే బడ్జెట్ లో కోత పెట్టిందని ఆయన అన్నారు. డిమాండ్స్ : 1) వి బీ జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి. 2 ) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి 3 ) ఒక ఆధారిత రెండు పూటలా ఫోటోలు తీసే హాజరు పద్ధతి రద్దు చేయాలి.4 ) కూలీలకు పనిముట్లు అందించాలి. 5 ) పని ప్రదేశంలో మంచినీళ్ల టెంట్లు, మెడికల్ కిడ్స్ అందుబాటులో ఉంచాలి. 6) చేసిన పనికి 15 రోజుల్లో డబ్బులు చెల్లించాలి.7) పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు కూలి 600 కు పెంచాలి.8 ) సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలి. ఈ 8 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కార్మిక, సిఐటియు సంఘాల నాయకులు బాణాల కృష్ణమాచారి, సజ్జా నాగేశ్వరరావు, కొర్ర కొప్పు ఇర్మియ, చెంగల తిరుపతమ్మ, షేక్ యాకూబ్ అలీ, గరిడేపల్లి సీతారాములు, గరిడేపల్లి సుబ్బారావు, రుద్రాక్షల వెంకటాచారి, సత్తెనపల్లి మాధవి, షేక్ ఖాదర్ బి, బాణాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి స్థానికుల ఆందోళ

*వైరా టౌన్ జులై ఒకటి (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ బీసీ కాలనీ వైరా రిజర్వాయర్ లోతట్టు ప్రాంతం సమీపంలోని ముత్యాలమ్మ గుడి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని స్థానికులు నిరసన చేపట్టారు. బీసీ కాలనీ పక్కనే ఉన్న వైరా రిజర్వాయర్ లోతట్టు ప్రాంతంలో కొన్ని దశాబ్దాల కాలం క్రితం ముత్యాలమ్మ గుడిని నిర్మించారు. అప్పటినుంచి స్థానిక ప్రజలు ముత్యాలమ్మ తల్లికి జాతర ఉత్సవాలు పూజలు నిర్వహిస్తున్నారు. అదే ప్రాంతంలో ఉన్న ఓ రైతు ముత్యాలమ్మ గుడికి సంబంధించిన స్థలాన్ని కబ్జా కి గురిచేసి పామాయిల్ సాగు చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఇరిగేషన్ అధికారులకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్థానిక రైతు గుడి స్థలాన్ని కబ్జా చేసి ఇతర ప్రాంతంలో గుడిని నిర్మించి దశాబ్దాల కాలంనాటి గుడిని తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తుండటంతో స్థానికులు అడ్డుకున్నారు. దీంతో స్థానిక ఎస్సై రామారావు, ఇరిగేషన్ శాఖ డీఈ బ్రహ్మయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దశాబ్దాల కాలం నాటి గుడిని తొలగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడి విషయంలో స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ పార్టీల నాయకులు తిరుపతి శ్రీనివాసరావు, మద్దెల రవి స్థానికులు పాల్గొన్నారు.



## సేవాలాల్ సేనా ఖమ్మం జిల్లా కో కన్వీనర్ గా భూక్యా వినోద్ కుమార్ నియామకం.

*ఏన్కూరు,జూలై 01, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని హిమామ్ నగర్ గ్రామానికి చెందిన భుక్యా వినోద్ కుమార్ ఖమ్మం జిల్లాలో సామాజిక సేవా కా ర్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే భూక్యా వినోద్ కుమార్ కు కో కన్వీనర్ గా కీలక బాధ్యతలు దక్కాయి.సేవాలాల్ సేనా కేంద్ర కమిటీ ఆయనను ఖమ్మం జిల్లా కో కన్వీనర్ గా నియమిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేర కు రాష్ట్ర అధ్యక్షులు బాణోతు హుస్సేన్ నాయక్ మరియు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయ క్ గారి ఆదేశాల మేరకు జిల్లా గౌరవ అధ్యక్షులు భుక్యా నరసింహారావు నియామక పత్రాన్ని భూక్యా వినోద్ కుమార్ కు అందజేశారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని..వినోద్ కుమార్ అనుభవం మరియు నాయకత్వ పటిమతో సంస్థ మరింత బలోపేతం అవుతుందని కమిటీ ఆకాంక్షి ంచింది.ఈ సందర్భంగా భుక్యా వినోద్ కుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి..జిల్లా కమిటీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జాతి ఐక్యత..సంస్కృతి.. సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిస్వార్థంగా పనిచేస్తానని ఆయన అ న్నారు. రాష్ట్ర మరియు జాతీయ నాయకుల సూచనలను పాటిస్తూ.. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తా నని ఆయన పేర్కొన్నారు.భుక్యా వినోద్ కుమార్ నియామకం పట్ల స్థానిక నాయకులు మరియు అభిమానులు హ ర్షం వ్యక్తం చేస్తూ..ఆయనకు సామాజిక ఉద్యమాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకు లు పాల్గొన్నారు.



## భావి భారత ప్రధాని అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

*కామేపల్లి,జులై 1 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాది పార్టీ జాతీయ అధ్యక్షులు, అఖిలేష్ యాదవ్ 52వ,జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.యాదవ సోదరులు, అఖిలేష్ యాదవ్ అభిమానులు, బీసీలు ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు యువత పాల్గొని జన్మదిన కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కూటమితో కూడిన ఇండియా కూటమిలో రాహుల్ గాంధీ తర్వాత అఖిలేష్ యాదవ్ కి ప్రత్యేక స్థానం ఉన్నదని, యాదవ జాతి భారతదేశ ఆశా కిరణం అఖిలేష్ యాదవ్ తండ్రి సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత యాదవ మహాసభ నిర్మాణంలో దేశవ్యాప్తంగా, విస్తరింపజేసిన ప్రముఖులు ములాయం సింగ్ యాదవ్ అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని, 2012లో జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకొని ఒంటి చేత్తో తన పార్టీని గెలిపించుకొని కేవలం 38 ఏళ్ల వయసులో దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు సీఎం గా పదవిని అలంకరించిన వ్యక్తి అఖిలేష్ యాదవ్ అని, ప్రస్తుతం లోక్ సభ ఎంపీగా, సమాజ్ వాది పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడిగా, తన సతీమణి డింపుల్ యాదవ్ కూడా ఎంపీగా కొనసాగుతున్నారని తెలిపారు.ఒకపక్క రాజకీయాల్లో ఉంటూ, యాదవుల ఐక్యత కోసం దేశమంతటా పర్యటిస్తూ, యాదవులను చైతన్యం చేస్తూ పర్యటిస్తున్నారని, భావిభారత ప్రధానిగా నేడు యాదవులు కాంక్షి స్తున్నారని మల్లి బాబు యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, బండిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి, షేక్ రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటి బండ్ల ప్రసాద్,బాదావత్ నాగరాజు, కిషన్, నరేష్, మేకల లక్షీ ్మనారాయణ, డేరంగుల తిరపయ్య, మొగిలి శ్రీను, లకావత్ నాగేష్, బద్రు, గుగులోత్ మదార్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

*కారేపల్లి జూలై 1 ప్రభాతవార్త*

అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైని పరాస్ కుమార్ కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల బుధవారం సందర్శించారు. జూనియర్ ఇంటర్



కళాశాలలో ప్రథమ సంవత్సరం అడ్మిషన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రిజల్ట్స్ లో 23 కళాశాలలో మొదటి స్థానంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నందుకు ప్రిన్సిపాల్ సిబ్బందిని అభినందించారు .అలాగే మొదటి సంవత్సరంలో 180 అడ్మిషన్లు వచ్చినందున కళాశాల సిబ్బందిని ప్రశంసించారు అన్ని తరగతులు సందర్శించి విద్యార్థుల హాజరు శాతం మంచిగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కమలాపురంలో ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేత

*కారేపల్లి జూలై 1 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామపంచాయతీలో బుధవారం పంచాయతీ కార్యదర్శి తోపాటు కాంగ్రెస్ నేతలు ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు



మాట్లాడుతూ పంచాయతీలో ఏ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోవద్దని ఓటర్లకు ఇచ్చిన పారాలను పూర్తి చేసి ఇవ్వాలన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత బి ఎల్ వో లకు తెలియజేసి తమ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ దఫాలో ఓటు కోల్పోతే ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలోగ్రామ శాఖ అధ్యక్షుడు గమిడి నరసింహారావు బి ఎల్ ఓ రంగారావు వడ్డే అనంతరామయ్య ఆవుల వెంకటేశ్వర్లు కొదుమూరి చంద్రశేఖర్. గ్రామపంచాయతీ సెక్రటరీ నల్లమోతు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో జరిగే ధర్నా కార్యక్రమంకు తరలి వెళ్లిన ఐఎన్టీయూసీ బృందం..

**సత్తుపల్లి జూలై 1 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణిఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందుజాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగే మహా ధర్నాకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికినిరసనగాఐఎన్టీయూసీ, ఏఐటియుసి,సిఐటియు, హెచ్ఎంఎస్, ల ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ ముందు జరిగే మహా ధర్నా కు సత్తుపల్లి ఏరియా నుంచి ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ కమిటీ నాయకులు పిట్ సెక్రటరీలు ఇతర కమిటీ నాయకులు ముఖ్య కార్యకర్తలో హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ 12వ వేజ్ బోర్డు వెంటనే కమిటీని ఏర్పాటు చేసి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి 12వ వేజ్ బోర్డును అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈ సందర్భంగా కార్మిక నాయకులు పేర్కొన్నారు. ఐ ఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొండి వైకరిణి నిరసిస్తున్నామని కార్మికుల సంక్షేమం కోసం ఐ ఎన్ టి యు సి ఎల్లప్పుడు కార్మికుల పక్షాన నిలబడుతుందని అదేవిధంగా కార్మికులకు కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటర్లు నాగ ప్రకాష్, మురళి కృష్ణ, బాలాజీ, జాయింట్ సెక్రటరీ జగదీష్ మరాఠి, షాట్రక్ బాబు, సుదర్శన్, నజీర్, హామీద్, కనకయ్య, బాలకిషన్, పిట్ సెక్రటరీలు నగేష్, సీతారామరాజు, షణ్ముఖ చారి, ఐ వి రెడ్డి, సందీప్, ఇక్బాల్, చంద్రశేఖర్, రవి, కొమరయ్య శ్రీనివాస్, రఫీ, గణేష్, అశోక్, ముక్రమ్, రాము, కేదం కోటి, వేణునాధ్, రామకృష్ణ, యస్వంత్ రెడ్డి, మోహన్, అఫ్రోజ్, డి ఎల్ ఆర్ ఇంచార్జి సుభాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ నేతుల శ్రీనివాస్ఇతర ముఖ్య నాయకులు డి ఎల్ ఆర్ కార్మికులు సానుభూతి పరులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి అధికారుల డిమాండ్లను పరిష్కరించాలి...

## - ఎఐటీయూసీ నేత సుధాకర్...

**సత్తుపల్లి జులై 1 ప్రభాతవార్త:**

సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం, ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, వారి న్యాయపోరాటానికి ఎఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అన్నారు. సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏ) ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియా జీఎం కార్యాలయం ఎదుట బుధవారం నిర్వహించిన మూడో రోజు నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాత్రింబవళ్లు శ్రమిస్తూ సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్న అధికారులపట్లయాజమాన్యం, ప్రభుత్వాలు నిరక్ష్య వైఖరిని వీడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. అధికారుల పే రివిజన్, అలవెన్సులు, పదోన్నతులు, ఇతర పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంస్థ లాభాల్లో అధికారులకు



న్యాయమైనవాటాకల్పించడంతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు, సంక్షేమ ప్రయోజనాలు అందించడం యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. అధికారుల సమస్యలను నిరక్ష్యంల్ల చేయడం సంస్థ అభివృద్ధికే ప్రతికూలమని సుధాకర్ హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని అధికారుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారా భీమయ్య, పిట్ కార్యదర్శి లు ఉపేంద్ర చారి కిషోర్, బరోత్, శ్రీనివాస్, బుగ్గసుధాకర్, నరేందర్, వీరభద్రు, రాంబాబు, రామ్మోహన్, మోతిలాల్, మహేష్ , రవికుమార్, రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

# చిన్నంశెట్టిని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి...

**సత్తుపల్లి జూలై 1 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన చిన్నంశెట్టి శేషగిరి ఇటీవల ప్రమాదానికి గురై మోకాలికి గాయం అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితినిఅడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ పార్టీ నాయకులు అద్దంకి అనిల్, చాంద్ పాషా తదితరులున్నారు.

# చిత్తలూరి మాష్టార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన పసుమర్తి

**కల్లూరు, జులై 01, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు చిత్తలూరు సోమేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మరియు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని సోమేశ్వరరావు ని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా పసుమర్తి చందర్రావు వారిని దుశ్శాలువతో సత్కరించటం జరిగింది. 42 సంవత్సరాలు పైగా సర్వీస్ పూర్తి చేసుకుని ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్ది విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా తమ సేవలు అందించిన సోమేశ్వరరావు



ఎంతోమందికి ఆదర్శం. వారి భావి జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో భాసిల్లాలని, వారి భావి జీవితం సాఫీగా సాగాలని ఆకాంక్షి ంచారు.

# త్రివేణి విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ డాక్టర్స్ దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జులై 1 ప్రభాతవార్త:**

జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం త్రివేణి విద్యాసంస్థల్లో ఘనంగా డాక్టర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యుల సేవల గొప్పతనం, ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర, సమాజానికి వారు అందిస్తున్న అమూల్యమైన సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైద్యుల వేషధారణలో పాల్గొని,




డాక్టర్ల సేవలను ప్రతిబింబించే ప్రసంగాలు, పాటలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని త్రివేణి డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్య నారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య శుభాకాంక్షలు తెలియజేసినారు.




# టేకులపల్లి మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

**పెనుబల్లి, జులై 01, ప్రభాతవార్త:**

పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్ లో ఈ నెల 2, 3, 4 తారీఖు ల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ టీవీ రూపస్ఒ క ప్రకటనలో తెలిపారు. 6, 7, 8, 9,10 తరగతులు మరియు ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి, సిఇసి లో మిగిలిన సీట్లకు అవకాశం కల్పిస్తామన్నారు. సీట్లు కావలసిన వాళ్లు మోడల్ స్కూల్లో టి సి ఇచ్చి అడ్మిషన్ పొందాలన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**పెనుబల్లి, జులై 01, ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం




(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ను యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం లో పలు గ్రామాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గాయం తిరుపతిరావు మాట్లాడుతూ 2005లో యూపీఏ1 ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడి మేరకు గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలకు పని హక్కు కల్పించే ఉద్దేశంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వి.బి.జి. రామ్‌జీ చట్టం పేరుతో పని హక్కును బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఫోటో మ్యాపింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలి రోజువారీ వేతనాన్ని రూ.600కు పెంచాలని, ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకపోతే వ్యవసాయ కూలీలను పెద్దఎత్తున సమీకరించి వి.బి.జి. రామ్‌జీ చట్టం ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, నాయకులు కండే సత్యం, మిట్టపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో డీఆర్‌డీవో విస్తృత పర్యటన

**లక్షీ ్మదేవిపల్లి, జులై 1 ప్రభాతవార్త:**

లక్ష్మి ్మదెవిపల్లి మండలములో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీవో) విద్యాలత పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సంజయ్‌నగర్ గ్రామపంచాయతీలోని కమ్యూనిటీ శానిటరీ సెంటర్ (సిఎస్సి)తో పాటు షాపును సందర్శించి నిర్వహణను పరిశీలించారు. చాతకొండ గ్రామపంచాయతీ పరిధిలోని 6వ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన సీఎస్‌సీని తనిఖీ చేశారు. సాటివారిగూడెంలో నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎన్ఎంఎంఎస్ అటెండెన్స్



నమోదు ప్రక్రియను పరిశీలించి, సిబ్బందికి సరైన విధానంపై సూచనలు చేశారు. శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఇరిగేషన్ ఇంజనీర్లే మట్టి దొంగలు ?

**నైతికత పక్కనెట్టి బరితెగించారు**

**ఎఈ ఒక్కరే బలైపోయారంటూ ఆవేదన**

**ఈ భాగోతంలో వాటాదారులెందరు**

**దొంతికుంట పనుల్లో మితిమీరిన అవినీతి**

**ఈదుల చెర్వులో మట్టిలీడ్ దేనికి సంకేతం**

**ఓ నీటి వనరు కోసం మరో వాటర్‌బాడీ విధ్వంసం**

**ఉన్నతాధికార్లే చేతులెత్తేస్తే కాపాడేదెవరు**

**మండలంలోని చెర్వులన్నీ అమ్మేసుకున్నారు**

**రెండు నెల్ల వ్యవధిలో దండిగా కుమ్ముకున్నారు**

**పేట డివిజన్ దోపిడీపై వరుస కథనాలు**



అశ్వారావుపేట/ప్రభాతవార్త

అశ్వారావుపేట ఇరిగేషన్ సబ్‌డివిజన్ ఎంతగా భ్రష్టుపట్టాలో అంతగా దిగజారిపోయింది. తన నెత్తిన తానే అవినీతి బురదని నింపుకుని నిండా ఊబిలో కూరుకుంది. ప్రతీ వ్యవస్థలోనూ ఎంతోకొంత అవినీతి అక్రమాలూ., సహజమైపోయిన విషయం తెలియంది కాదు. ఆ మాత్రం డబ్బు తినకుండా ఎవరు మాత్రం పనిచేస్తారులే వాళ్ళకీ అవసరాలుండవా., అని సరిపెట్టుకునే స్థాయికి మన సమాజం ఏనాడో ఎదిగిపోయింది. ఐతే కన్నతల్లికైనా మరుగు కావాలని పెద్దలంటారు అది నిజమే కదా. మాంసం తింటున్నామని ఎముకల్ని మెళ్ళో కట్టుకునీ ఎవరూ తిరగరుగా. కానీ ఇక్కడి ఇరిగేషన్ అధికారులు ఈ నియమాలన్నీ గాలికొదిలి ఎక్కడ వీలైతే అక్కడ లక్షల రూపాయల లంచాలను మరిగి వ్యవస్థని నానా ఛండాలం చేసి పారేశారు. ఏం చేస్తేమాత్రం తమను అడిగేదెవరులే అన్న ధీమాతో గుడినీ గుళ్ళో లింగాన్నీ మింగేయాలని అత్యాశకు పోయి., విచక్షణ మరచిన కారణంగా ఎఈ శ్రీనివాస్ అవినీతి నిరోధక విభాగానికి రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కి జైలు పాలయ్యారు. ఓ రైతు జేబునుంచి రూ.2లక్షల రూపాయలు దోచుకోడానికి ప్రయత్నించి రోడ్డున పడ్డాడు. దొంతికుంట చెర్వుకు పడమటి నైరుతి దిక్కునుండే ఈ రైతు పొలాన్ని మెరక చేసుకునేందుకు “ఈదుల చెర్వు” ని తవ్వేసి మట్టిని తెచ్చుకునేందుకు రూ.4లక్షలు డిమాండ్ చేస్తే., రూ2 కి బేరం కుదుర్చుకుని వల్లోపడిపోయాడా ఎఇ. బలైపోయింది పాపం ఆయనొక్కడే కానీ, వాటాదారులింకా ఇందులో ఉన్నారనే ప్రచారం గట్టిగా ఉన్నది. ఎందుకంటే పోయిన నెల 29 తారీఖు రాత్రి ఎసిబికి ఎఇ శ్రీనివాస్ పట్టుబడ్డానికి కొన్ని గంటలముందుగా ఓ ఆసక్తికర సన్నివేశం జరిగింది. ఎవరైతే ఈ అవినీతి బండారాన్ని బయటపెట్టారో అదే వ్యక్తితో జైలుకెళ్ళిన ఎఈతో పాటుగా మరో కీలక అధికారి కూడా బేరసారాల్లో పాల్గొనట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. అంటే ఇందులో శ్రీనివాస్‌ని కేవలం పావుగా మాత్రమే వాడుకుని అమాయకుణ్ణి చేసి ఇరికించి ఆయన జీవితాన్ని బలితీసుకున్నట్లు తెలుస్తున్నది. లేకపోతే ఆ మీటింగ్‌లో ఎఈతో పాటుగా ఈ మరో అజ్ఞాత అధికారి కూడా ఎందుకు పాల్గొంటారు. ఆసలా భేటీలో ఏం జరిగింది. పట్టించిన వారు చెబుతున్నట్లు రూ.4లక్షల ప్రతిపాదనకు ఆయనే సూత్రధారా అనేది కూడా ఇప్పుడు ఇరిగేషన్ వర్గాల్లో తీవ్ర చర్చగా మారింది. కాకపోతే వెనకాముందూ చూడకుండా, పూర్తిగా నమ్మిన శ్రీనివాస్ నట్టేట్లో మునిగాడని అంటున్నారు. ఇప్పుడెలాగూ ఆయన తన సహచర లబ్ధిదార్ల పేర్లెలాగూ చెప్పరు. పీకలు తెగుతున్నా ఈ స్థితిలో పరస్పర అవగాహన అనివార్యం.

**ఎసిబి రైడ్‌కి అసలు కారణమేమి**

అసలు ఈ ఎసిబి రైడ్ నేపథ్యాన్ని లోతుగా విశ్లేషిస్తే అనేక అంశాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. దొంతికుంట చెర్వుకి ఆనుకుని ఉన్న పట్టాభూమిని చదును చేసేందుకు ఈదులచెర్వు నుంచి మట్టిని తెచ్చుకోడానికి ఈ రూ.2లక్షల బేరమని బయటకు వినిపిస్తున్నా., ఇందులో రెండో పార్శ్వం కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. వాకింగ్ ట్రాక్ వేస్తున్నారు కాబట్టి., చెర్వుకి ఆనుకుని ఉన్న ఆ పట్టాభూమిలోకి బండ్‌ని రానీయకుండా చూసి., పట్టాదారుకి ప్రయోజనం కలిగించేందుకే ఈ డీల్ తెరమీదికొచ్చిందని అంటున్నారు. ఐతే ఎవరైతే బాధిత రైతు ఉన్నారో(ఎసిబికి పట్టించిన వారు) వారి పట్టాభూమిలోకి వాకింగ్ ట్రాక్ ఎట్టిపరిస్థితుల్లోనూ వెళ్ళదు. ఎందుకంటే కోటగిరి రామమోహనరావు అనే వ్యక్తి ఇదేవిషయమై హైకోర్టులో రిట్‌పిటిషన్ వేయగా., పొరుగున ఆనుకుని ఉన్న ఏ పట్టాభూమిలోకీ ట్రాక్ వెళ్ళనీయమని., కేవలం 1349 సర్వే నెంబర్‌కే (చెర్వు నెంబర్) పరిమితమవుతామని ఇరిగేషన్ ఉన్నతాధికారులు కోర్టుకి చెప్పడంతో రిట్ డిస్పోజ్ అయింది. కాబట్టి ఇదే నిజమైతే కనుక ఇరిగేషన్ ఇంజనీర్లు ఈవిధంగా కూడా ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పకతప్పదు. విషయాలన్నీ త్వరలో బయటకు వస్తాయి.

**దొంతికుంట పనుల్లో మితిమీరిన అవినీతి**

దొంతికుంట సుందరీకరణ పనుల్లో భారీ అవినీతి పేట్రేగిపోతున్నదనే ఆరోపణలు నానాటికీ ఆయకట్టు రైతుల్నించే వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన రూ.5కోట్ల ఎస్టిమేట్ కాపీ ప్రభాతవార్త వద్ద ఉన్నది. చెర్వులో పూడిక, పిచ్చిమొక్కల తొలగింపు మొదలుకుని బండ్ బలోపేతానికి ఇచ్చిన స్పెసిఫికేషన్స్, మట్టి గ్రావెల్ లీడ్స్, ఎలక్ట్రికల్ కాంపొనెంట్స్, ఇలా సమస్త వివరాలు చేతిలో చిక్కాయి. ఈదుల చెర్వు నుంచి మట్టిని తెచ్చి దొంతికుంట ని ఉద్ధరించడానికి అసలు వీలేలేదు. సమస్త సాంకేతిక అంశాలతో కూడిన వీరి అవినీతిని రేపటినుంచీ సీరియల్‌గా అందించడం జరుగుతుంది. అశ్వారావుపేట ప్రజలారా ఈ చెర్వు పనుల్ని అత్యధిక శాతానికి అధికంగా వేసి అసలు పోటీనే లేకుండా చేజిక్కించుకున్నారు మీకు తెలుసా. అ వివరాలన్నీ ఒకటికటిగా బయటికొస్తున్నాయి. “దండిగా డబ్బులు మిగిలే.. ప్రభుత్వం దగ్గర సిద్ధంగా నిధులుండే” గ్రాంట్‌నుంచి ఈ దొంతికుంట చెర్వు ఉద్ధరణకు సాగిన రాజకీయ నేపధ్య ఆధిపత్య పోరు..అలానే కొందరు కాంగ్రెస్ నేతల అసమర్ధత వంటి అనేక లోతైన ఆసక్తికర విషయాలను రేపటినుంచీ వెల్లడిస్తాం. కొసమెరుపేంటో తెలుసా., అవినీతి నిరోధక శాఖ వారు ఎఈని పట్టుకుని జైలుకి పంపినా., ఈదుల చెర్వులో మట్టితవ్వకాలు నిర్విఘ్నంగా సాగుతున్నాయి.



## పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అందరూ భాగస్వామ్యం కావాలి : సీపీ సునీల్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అందరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నగరంలోని డా,, బిఆర్. అంబేద్కర్ మహిళ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, చెట్ల ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాలు, రోడ్లకిరువైపులా సామూహికంగా మొక్కలు నాటే డ్రైవ్‌లు చేపడతామన్నారు.కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, కాలేజ్ ప్రిన్సిపాల్ యం. రాజలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా,,బి. కనకవల్లి, ఇన్స్పెక్టర్ కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**ఎస్పీ 948.478 కిలోల గంజాయిని నిర్వీర్యం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ**

కొత్తగూడెం క్రైమ్, జులై 1 ప్రభాతవార్త:



న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 07 కేసులకు సంబంధించిన 948.478 కిలోల గంజాయిని తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలోని ఎం/ఎస్ ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో పూర్తిగా నిర్వీర్యం చేసి బూడిద చేసినట్లు జిల్లా ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు తెలిపారు. నిర్వీర్యం చేసిన గంజాయి విలువ సుమారు రూ.4 కోట్ల 74 లక్షలు ఉంటుందని తెలిపారు. నిర్వీర్య ప్రక్రియలో పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రుల ఆశలను ఆవిరి చేస్తున్నారని పేర్కొన్నారు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతూ గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నారని తెలియజేశారు.మాదక ద్రవ్యాల క్రయ విక్రయాల గురించి తెలిసినట్లయితే సమాచారాన్ని పోలీస్ వారికి అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ మెంబర్స్ కొత్తగూడెం సబ్ డివిజన్ డిఎస్పి ఆదినారాయణ, భద్రాచలం సబ్ డివిజన్ డిఎస్పి అరుణ్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సారపాక వద్ద రూ. 2.90 కోట్ల గంజాయి పట్టివేత

**కంటైనర్ లారీలో రహస్య గది ఒడిశా నుంచి యూపీకి స్మగ్లింగ్ ముగ్గురు అరెస్ట్, పల్సర్ బైక్, లారీ సీజ్**

సారపాక, ప్రభాతవార్త

ఒడిశా నుంచి ఉత్తరప్రదేశ్‌కు భారీ ఎత్తున గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పట్టుకు న్నారు. మంగళవారం సారపాక ఐ టి సి వెస్ట్ గేట్ వద్ద జరిగిన తనిఖీల్లో ఈ స్మగ్లింగ్ భారీగా వెలుగులోకి వచ్చింది. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, 30 వ తేదీన రాత్రి కంటైనర్ లారీని అనుమానించి తనిఖీ చేయగా, లారీలో ప్రత్యేకంగా నిర్మించిన రహస్య గదిలో దాచి ఉంచిన 581 కిలోల గంజాయి లభించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ. 2,90,58,000 గా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.లారీతో పాటు ఎస్కార్ట్‌గా వస్తున్న బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్‌పై వచ్చిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సహదేవ్ ,సురేష్ కుమార్, లు ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలానికి చెందిడోగ్రి త్రినాథ్ నిందితుల నుంచి గంజాయి, కంటైనర్ లారీ, పల్సర్ బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. వారిపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఈ స్మగ్లింగ్ ముఠాలో మరికొందరు సభ్యులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారి కోసం ప్రత్యేక బృందాలు రాష్ట్రాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. త్వరలోనే వారిని పట్టుకుంటామని డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ సతీష్,ఎస్సై మేడాప్రసాద్ అదనపు ఎస్ఐ నాగబిక్షం, కానిస్టేబుల్ సురేష్ నాయుడు, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్యురాలికి ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మణుగూరు ఏరియా సింగరేణి వైద్యశాల సూపరింటెండెంట్, ప్రముఖ సర్జన్ డాక్టర్ జ్యోతిమయిని "తాలి శేష చికిత్స గ్రూప్" ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్ ఆమెకు "సుశ్రుత ప్రతిమను" అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ సురేష్, మ్యాట్రిన్ సారా మేడం, కాంట్రాక్ట్ కార్మికులు పద్మ, ఉమామహేశ్వరి, ఐరన్ బి, కాంతమ్మ, కౌసల్య, వెంకటరమణ, ఇంద్రాణి, నాగ సాయి, నాగమణి, శ్రీకాంత్



తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:**

డాక్టర్స్ డే సందర్భంగా మణుగూరు సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యులను టి.బి.జి.కె.ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఆయన బుధవారం ఆసుపత్రి వైద్యులకు శాలువాలు కప్పి, పూల మొక్కలు, మిఠాయిలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, ఇజ్రాయిల్, జంగం రాజ్ కుమార్, కమటం పరమేష్ కుమార్, బొద్దుల ప్రవీణ్ కుమార్, గూగులోత్ రమేష్ నాయక్, రాజయ్య, కళ్యాణ్,



కోళ్ళ రాము, రఘు, జ్యోతి, సర్వేష్, ఎట్టి సారమ్మ, రవి పాల్గొన్నారు.

## మణుగూరులో ముగిసిన ట్రాక్టర్ డ్రైవర్ల సమ్మె

**మణుగూరు, ప్రభాత వార్త, జూలై 01:**

రోజువారీ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల పరిధిలోని ట్రాక్టర్ డ్రైవర్లు గత నెల 30 నుండి చేపట్టిన సమ్మె ఈనెల 1న జరిగిన చర్చలతో సఫలమై ముగిసింది. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూ సీఐ )ఆధ్వర్యంలో ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్స్ యూనియన్ నాయకులకు మధ్య జరిగిన చర్చలు విజయవంతమయ్యాయి.ఇప్పటివరకు ఉన్న రోజువారీ జీతం రూ 500 నుండి మరో రూ 100 పెంచుతూ, రోజుకు రూ 600 గా ఒప్పందం కుదుర్చుకున్నారు.ఒప్పంద కాలపరిమితి: ఈ నూతన వేతన ఒప్పందం ఈ నెల 1, నుండి జూన్ 30, 2028 వరకు (రెండేళ్ల పాటు) అమలులో ఉంటుంది. జీతంతో పాటు విధివిధానాలపై కూడా ఇరువర్గాలు ఒక అవగాహనకు వచ్చారు.ఈ చర్చల కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానుల ప్రతినిధులు ఉడతనేని రవి, చింతల అశోక్, వెంకటసోములు, శివ, నరసింహారావు; డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు కొండ్రు శీను, కోర్స



సమ్మయ్య, మడకం లక్ష్మయ్య, గట్టుపల్లి రమేష్, సవలం లక్ష్మయ్య, మడకం రాంబాబు, గట్టుపల్లి భద్రయ్య, మహేష్‌లతో పాటు టీ యూ సీఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 12వ వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

**- ఏఐటీయూసీ నాయకులు డిమాండ్**

**మణుగూరు, ప్రభాత వార్త, జూలై 01:**

బొగ్గు గని కార్మికుల 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు మణుగూరులోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ మాట్లాడుతూ.. 11వ వేతన కమిటీ కాలపరిమితి ముగిసి, జూలై 1 నుండి 12వ వేజ్ బోర్డు అమలు కావాల్సి ఉన్నప్పటికీ కోల్ ఇండియా యాజమాన్యం నిర్ల క్ష్యం చేస్తోందని మండిపడ్డారు. దీనికి నిరసనగా కోల్ ఇండియా, సింగరేణి వ్యాప్తంగా డిమాండ్స్ డే నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 12వ వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు



ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే జేఏసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నాను ఏఐటీయూసీ శ్రేణులు విజయవంతం చేశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, బి. సురేంద్రరావు, జి. శ్రీనివాసరావు, సాయి ప్రకాష్ చారి, ఎస్. కుమారస్వామి, ఈసం శ్రీనివాసరావు, సతీష్, ఎం. పద్మావతి, ఎ. రవికుమార్, బి. రవికుమార్, మైన్స్ కమిటీ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం

**- తగదు రవాణా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలి**

**- తాత్కాలిక మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం టౌన్, జూలై 1 ప్రభాతవార్త:**

హైవేల నిర్వహణలో నేషనల్ హైవే అధికారుల నిర్ల క్ష్యం తగదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రామవరం గోధుమవాగు బ్రిడ్జిపై తీవ్రంగా ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల తాత్కాలిక మరమ్మత్తు పనులను బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి, పనుల తీరును పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జిపై ప్రమాదకరంగా మారిన గుంతల పట్ల నేషనల్ హైవే అధికారులు తీవ్ర నిర్ల క్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం వెంటనే స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాల్సిన నేషనల్ హైవే అథారిటీ పూర్తిగా పట్టించుకోకపోవడం వల్లే, నిత్యం ప్రయాణించే వాహనదారుల ఇబ్బందులను, ప్రాణాపాయ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలోనే ఈ గుంతల పూడ్చే పనులు



చేపడుతున్నామని స్పష్టం చేశారు. యుద్ధప్రాతిపదికన ఈ తాత్కాలిక మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి, నిలిచిపోయిన రవాణా సౌకర్యాన్ని ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే పునరుద్ధరించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వీడి, తమ పరిధిలోని రోడ్లపై ఉన్న గుంతలను శాశ్వత ప్రాతిపదికన పూడ్చి వాహనదారుల ఇబ్బందులను, సమస్యలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ఇప్పటికె వివిధ పథకాలలో మంజూరైన నిధులతో రోడ్లు, వంతెనలు, అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి



ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, కార్పొరేటర్లు కూరపాటి సుధాకర్, నాయకులు భూక్యా శ్రీనివాస్, నగేష్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ తదితరులు వున్నారు.

## పేద కుటుంబానికి అండగా...

**- 5.20 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం**

**అశ్వాపురం,ప్రభాతవార్త,జూలై 01:**



అశ్వాపురం మండలానికి చెందిన మొహమ్మద్ ఫర్హానా బేగం కు వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.5 లక్షల 20 వేల రూపాయలు విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి)ను మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పేద ప్రజలు డబ్బుల కొరత కారణంగా వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, వైద్య అవసరాల కోసం ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని,అర్హులైన ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,కాంగ్రెస్ నాయకులు బేతం రామకృష్ణ, గాదె కేశవరెడ్డి, ఊస అనిల్, తూము పెద్ద రాఘవులు, ఆవుల రవి, బచ్చు వెంకటరమణ, బురెడ్డి వెంకటరెడ్డి, సుంచు ఏకాంబరం, బారాసు సంపత్, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు పలువురు పాల్గొన్నారు.

## డాక్టర్ అఖిల్ సాయిని సన్మానించిన పిచ్చేశ్వర రావు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 01:**



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వాపురం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారి డాక్టర్ అఖిల్ సాయి ని బుధవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్.కె.టి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అఖిల్ సాయి సేవలు అభినందనీయమని కొనియాడారు. వైద్య వృత్తి ఎంతో గొప్పదని, సమాజానికి వైద్యులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. అనంతరం డాక్టర్ అఖిల్‌సాయి కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్లకుంట రాంబాబు, కే.వీ.రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.2.17కోట్ల విలువచేసే సంక్షేమ చెక్కుల పంపిణి

కొత్తగూడెం కార్పొరేషన్, జులై 1 ప్రభాతవార్త:



పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలతో పాటు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు



చెక్కులను అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ కింద 144 మంది లబ్ధిదారులకు రూ. 1,60,00,704 విలువగల చెక్కులను, అలాగే నియోజకవర్గ పరిధిలోని మరో 143 మంది లబ్ధిదారులకు రూ. 57,34,500 విలువచేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడబిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ఆడబిడ్డ పెళ్లి ఆగిపోకూడదనేదే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అదేవిధంగా, అనారోగ్యం మరియు ఆపద కాలంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారిందని, ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతోందని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరబాబు, సొసైటీ చర్మం హనుమంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసిల్దార్లు పుల్లయ్య, కృష్ణ ప్రసాద్, ప్రసాద్, కార్పొరేటర్లు, నాయకులు వాసిరెడ్డి మురళీ, పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలి: ఎమ్మెల్యే

- కార్మికుల సహనాన్ని బలహీనతగా భావిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు
- సింగరేణి గడ్డ మరోసారి పోరాటాల గడ్డగా మారింది
- జేపీసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముట్టడి విజయవంతం...
- వేలాది కార్మికులతో మార్మోగిన డిమాండ్ల డే

కొత్తగూడెం, జులై 1 ప్రభాతవార్త:




జేపీసీ (ఏఐటియుసి, ఐ ఎన్ టీ యు సి, సి ఐ టి యు, హెచ్ ఎం ఎస్) ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించిన మహా ధర్నా, ముట్టడి కార్యక్రమం చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. సింగరేణి అన్ని ఏరియాల నుంచి వేలాది మంది కార్మికులు, నాయకులు భారీగా తరలివచ్చి ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "డిమాండ్ల డే"గా నిర్వహించిన ఈ పోరాట కార్యక్రమం సింగరేణి కార్మిక ఐక్యతకు, ఉద్యమ స్ఫూర్తికి మరోసారి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, కార్మికుల సహనాన్ని బలహీనతగా భావిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికులకు న్యాయంగా రావాల్సిన హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న నిరక్ష య వైఖరిని తీవ్రంగా ఖండించారు. వెంటనే 12వ వేజ్ బోర్డును ఏర్పాటు చేసి వేతన సవరణ పూర్తి చేయాలని,



కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని స్పష్టం చేశారు.అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల శ్రమతో కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్న పాలకులు, అదే కార్మికులకు రావాల్సిన హక్కులను నిరాకరించడం దారుణమని మండిపడ్డారు.12వ వేజ్ బోర్డు ఏర్పాటు విషయంలో కొనసాగుతున్న జాప్యాన్ని వెంటనే నివారించాలని, నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో శ్రమ చట్టాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కార్మిక ఉద్యమం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. అవసరమైతే సమ్మెలు, ముట్టడులు, నిరవధిక ఆందోళనలతో ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని దిగివచ్చేలా చేస్తామని హెచ్చరించారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. సింగరేణి చరిత్రలో కార్మికులకు లభించిన ప్రతి హక్కు ఉద్యమాల ద్వారానే సాధించబడిందని గుర్తు చేస్తూ, ఈసారి కూడా కార్మికుల ఐక్యతతో మరో చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్మికుల ఐక్యశక్తి ముందు కార్మిక వ్యతిరేక విధానాలు నిలవవని, అవసరమైతే మరింత ఉధృత కార్యాచరణ చేపడతామని ప్రకటించారు.ఈ మహా ధర్నా, ముట్టడి కార్యక్రమంతో సింగరేణి కార్మిక లోకం మరోసారి తన పోరాట పటిమను చాటిచెప్పింది. "12వ వేజ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి – నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి" అనే నినాదాలతో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ పరిసరాలు మార్మోగాయి. డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమ జ్వాల ఆరదని, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జేపీసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె. సారయ్య, వీరభద్రయ్య, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్ , బ్రాంచ్ కార్యదర్శులు మల్లికార్జున్, రమణమూర్తి,నజీర్ మేకల ఈశ్వర్,సుధాకర్,గట్టయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్, త్యాగరాజన్, లక్ష్మారెడ్డి, ఆల్బర్ట్, పీతంబరం, రజాక్, సీఐటీయూ నాయకులు మంద నర్సింహారావు, రాజిరెడ్డి, విజయగిరి శ్రీనివాస్, హెచ్ఎంఎస్ నాయకులు కృష్ణ ప్రసాద్, ఆంజనేయులు, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి ఇంటికి పట్టా.. ప్రతి కుటుంబానికి ఇల్లు నినాదంతో పోరుబాట

- ఇండ్లు కూల్చివేత చర్యలను పేదలపక్షాన ప్రతిఘటిస్తాం
- ఇండ్లు, ఇండ్లస్థలాలకోసం వామపక్షాలు చేపట్టిన కలెక్టరేట్ ధర్నా సక్సెస్..
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 1 ప్రభాతవార్త:




ప్రతి ఇంటికి పట్టా.. ప్రతి కుటుంబానికి ఇల్లు అనే నినాదంతో లాల్ జెండా పార్టీలు ప్రారంభించిన పోరుబాట, లక్ష ్యం నెరవేరేవరకు ఆగబోదని, పేదలకు గూడు కల్పించేవరకు పాలకులకు కంటిమీద కునుకులేకుండా చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, ఇండ్లు లేని వేలాది మంది పేదలు భారీ సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చి నాలుగుగంటలపాటు ఉధృతంగా ధర్నా కొనసాగించారు. ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని ప్రజనుద్దేశించి మాట్లాడారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసేవరకు వామపక్షాల ఆధ్వర్యంలో సాగే ఈ ప్రజా ఉద్యమం ఎంతమాత్రం ఆగదని స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో జీవో నెంబర్ 76ను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేసి, అర్హులైన నిరుపేదలందరికీ పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాల్వంచ పరిధిలోని జీవో నెంబర్లు 444, 999, 817, 727, 410 పరిధిలో దశాబ్దాలుగా నమ్ముకుని ఉన్న స్థలాలను తక్షణమే రెగ్యులరైజ్ చేసి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వరరావు, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, మున్నా లక్ష్మి కుమారి, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, రాహుల్, ఫహీమ్, ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, తుపాకుల నాగేశ్వరరావు, ఎం సతీష్, కుంజా కృష్ణ, పెద్దబోయిన సతీష్, ప్రభాకర్, భాస్కర్, వీరభద్రం, శివ, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు

